Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

వెంకటరమణయ్య, పెదపాటి

సుప్రతనిర్వచనము

రాజమహేంద్రవరము, 1914

Record no. 308

Veṅkaṭaramaṇayya, Pedapāṭi

Suvratanirvacanamu

Rājamahēndravaramu, 1914

Record no. 308

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వెంకటరమణయ్య, పెదపాటి.

సువ్రతనిర్వచనము / ఇది పెదపాటి వెంకటరమణయ్యచే రచియింపఁబడినది.- 1. కూర్పు.- రాజమహేంద్రవరము : విద్యానిలయ ముద్రాక్షరశాల, 1914.

(2), 58 p. ;20 cm.

Record no. 308

Veṅkaṭaramaṇayya, Pedapāṭi.

Suvratanirvacanamu / idi Pedapāṭi Veṅkaṭaramaṇayyacē raciyimpam̐baḍinadi.- 1. kūrpu.- Rājamahēndravaramu : Vidyānilaya Mudrākṣaraśāla, 1914.

(2), 58 p. ;20 cm.

Record no. 308

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

శ్రీ

సువ్రతనిర్వచనము.

ఇది

రామచంద్రపుర వాస్తవ్యుడు పెదపాటి వెంకటాచలపతిగారి
జ్యేష్ఠపుత్రుడు

వెంకటరమణయ్యగారిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

రాజమహేంద్రవరము.

శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1914.

కాపీరైట్]

[వెల 0—4—0
పోస్టేజి గాక.

PREFACE.

THE aim of this little book is to instruct the youths of either sex in character and conduct knowing it myself that the same plot presented in prose would be more easily digested, I purposely set myself to the task of presenting it in poetry with a view to clear youthful minds from the false but natural dislike and disinclination for poetry for which the difficulty of the style and the too much sublimity of the plot in most of the poetical works in our language are responsible.

The style is purposely kept simple and the plot plain and familiar; and I hope it will not fail to nourish the Moral seedlings of their minds. It is at the encouragement of many of my friends that I venture to present this to the public.

I take this opportunity of thanking my brother-in-law Mr. Tantravahi Chalapati Row who interested himself in this book, encouraged me and helped me in getting this printed.

Any proper and appropriate suggestions are thankfully taken for the Second Edition.

P. V. Ramanaiah.

IT is with feelings of great joy that I give out my opinion, that 'Suvrata' written in telugu verse by Mr. P. V. Ramaniah of Kota-Ramachendrapuram, is an excllent book and teaches good moral to both the sexes.

It seems the said author has apparently succeeded in finishing out his work in simple and plain telugu, so that girls too of moderate primary education can go through it.

I would wish the book to be seen in the hands of every educated person in the telugu country and some of the verses are particularly so instructive that they are worth getting by heart.

(T. C.)

శ్రీరస్తు.

శుభమస్తు, అవిఘ్నమస్తు.

కం. శ్రీపరమేశ్వరుమదిలో
బ్రాపై యుండఁగఁ గోరి ప్రమదముతోడన్
బాపనుల బాపుసువ్రత
నేపారగ వ్రాయనిప్పుడెంచితినిదగన్. 1

చ. చదువఁగలేదు గ్రంథములఁ జాలఁగ ప్రాజ్ఞుఁడగానువిద్యలన్
జదువఁగలేదు వ్యాకరణ శాస్త్రమునించుక యేనినెప్పుడున్
బదముల యర్థమేని మదిఁబాగుఁగనేర్చిన వాఁడఁగానునా
మదినెలకొన్న యీప్సితము మాటలచేఁదగఁ దీరునేభువిన్. 2

ఉ. చింతిలనేల నామదిని జిక్కనిపాలను నీరముండినన్
జెంతనుజేరి హంసమది జేకొని పాలె గ్రహించురీతినా
వెంతటిలోపముల్గనిన నించుకయేని గణింపకుండి మ
న్నింతురుగాక సువ్రతను నీతిపరుల్దగ నిర్మలాత్ములై. 3

—*గణపతిస్తుతి*—

చ. ఘనతరమైన భక్ష్యములు గావలె నన్నను నుర్విలోపలన్
జనములు యెల్లరుం దనకుఁ జాలరు నీయగనంచువారికిన్
దనివిని గూర్పనుండ్రములు దద్దయుఁ బ్రీతి భుజించువేల్పునా
గణపతిఁ గొల్తునెల్లపుడు గాఢతరంబగు భక్తితోనుతన్. 4

—*సరస్వతీప్రార్థన*—

చ. తనపతి పద్మసంభవుఁడు ధాత్రిసృజించెను పూన్కినెప్పుడున్
దనువునుబ్రాణముల్ బ్రజకుఁ దద్దయుబ్రీతి నొసంగుచుండఁగా

ఘనమగు వాక్కులన్ మరియు గౌరవనీయములైన విద్యలన్
బనివడి నిచ్చునాచెలువ భారతిఁగొల్తు సతంబుభక్తితోన్. 5

—*సుకవిస్తుతి*—

చ. నవరసపూరముల్ ఘనజన వ్రజమోదదమై వెలుంగుచున్
గవిజన మానసీయ మయి కంజదళాక్షు చరిత్రమైన భా
గవతము దారచించి తగఁ గాంచె నెవండిల సుప్రసిద్ధియా
కవివరు బోతనార్యు మదిగౌతుకమొప్పఁగ బ్రస్తుతించెదన్. 6

ఉ. పంచమవేదమ న్పరగు భారతముల్ రచియించికీర్తులన్
గాంచు కవిత్రయంబు మరిగౌరవనీయులు భాస్కరాదులన్
మించినకీర్తి కాములయి మేదిని నొప్పుకవీంద్ర వర్యులన్
సంచితభక్తినేఁగొలుతు సంతసమొప్పఁగ నెల్లవేళలన్. 7

—*పితృదేవతాప్రార్థన*—

సీ. పరలోకసౌఖ్యమే ప్రాధాన్యముగనెంచి
పరమ భక్తినిమహిఁ బరగువాఁడు
చిత్రలేఖనమాది శృంగారజనక మహా
విద్యలెల్లనునేర్చి వెలయువాఁడు
సహజమౌ పాండిత్య జనితాంధ్ర సుకవిత్వ
ధారను గురియు నవార్యఘనుఁడు
ప్రభువంచనములేక బ్రజలబాధించక
కరిణీకమున మెప్పు గన్నవాఁడు

తే. గీ. పరమపావన పెదపాటి వంశజుండు
కొమరుమిగుల శ్రీవత్స గోత్రనుతుఁడు
వేంకటాచల నామక విశ్రుతుండు
నాదుజనకుండు వాని నేనాత్మఁగొలుతు. 8

—*కృతి*—

సీ. ఏమానినీమణి యెలమిని శివుతల
నక్కజంబుగ నాట్యమాడఁగల్గె
ఏమానినీమణి యిలను నార్యులకొసఁగ
నన్నపానాదుల గన్నప్రేమ
ఏమానినీమణి యెల్లయఘములఁబాపి
బరిశుద్ధులుగఁ జేయు బ్రజలనెల్ల
ఏమానినీమణి యెచట గన్పడినచో
బ్రహ్మాదిదేవతల్ బలవరింతు

తే. గీ. రట్టిపావని పేరుచే నవతరించి
కన్నవారికి దనుదెచ్చుకున్నవారి
కెంతొకీర్తిని దెచ్చి దా నంతలోనె
భువినిబాసిన తోబుట్టు బుద్ధినిల్పి. 9

సీ. ఎవనిపై నీభువి యెల్లవస్తువులతో
నిల్చియున్నదొ జూడ నిరవుగాను
ఎవనిపై విష్ణువు యెల్లవేళలయందు
బవళించి యుండునో ప్రాభవమున
ఎవని గరళకంఠు డెలమితో ధరియించె
శంకాన్వితుఁడు గాక కంకణముగ
ఎవని సుత్రామాది యెనమండ్రు దిక్పాలు
రెలిమితోఁ బూజింతు రెల్లయపుడు

తే. గీ. నట్టి వేల్పునిపేరుచే నమరిభువిని
జేసినామంబు సార్థము జిరుతనాడె
దివికి నేగిననాదు సతీలలామ
కిచ్చుచున్నాడ సగ్రంథ కృతిని ప్రేమ. 10

శ్రీ

శుభమస్తు-అవిఘ్నమస్తు.

సువ్రత.

కథాప్రారంభము.

ఆ. వె. భువికి నెన్నఁగాను భూషణంబై యొప్పు
మధురనగర మొప్పు మహిమఁజెలఁగి
దానిఁబొగడఁదరమ ధాతకైనను బన్న
గేశుకైన గాద దెంచిచూడ. 1

సీ. ఎచ్చోటఁజూచిన నెలమి నేత్రములకు
బర్వంబొనర్చెడు భవనములును
ఎచటకేగినగాని నచటపౌరాల్గరగించు
గానంబు సల్పెడు కంఠములును
ఏవంకనేగిన నావంక నతులిత
రమణీయసుమవన రాజములును
ఏదిక్కునకుఁజన నాదిక్కు గాన్పించు
సలిలపూరములు గాసారములును
తే. గీ. గలిగి చెల్వొందునప్పుర కాంతకైన
దరముగాదయ్యె విధివ్రాత దాటగాను
నెంత రమణీయతరమైన నేమిఫలము
గలదు విధిదాసిపట్టున గతనుడైన. 2

తే. గీ. దానిఁ బాలించు ప్రభువు కందర్ప సనుఁగు
దాసుడై యుండి యప్సర తరుణులందె
విసుగులేకయుఁ బ్రొద్దెల్ల వేళలందు
దృష్టి నెలకొల్పి రాజ్యంబు నష్టమొందె. 3

ఆ. వె. అతని సహచరులిల నఘములకోడరు
సత్యమనిన వారు సహ్యపడరు
నెలతల వెదకంగ నిపుణులౌ వారలు
ద్రోహచింతలకు బహూహాపరులు. 4

కం. అప్సరజనములు వారల
నెప్పుడుఁ గన్గొనిన మదిని నెంచినయంతన్
సర్పంబుఁ జూచి భీతిలు
కప్పలకై వడిని (వడిని) గాసిలునకటా. 5

కం. వారల సాహాయ్యముచేఁ
గ్రూరుండౌ నృపుఁడుమిగులఁ గుటిలాత్ముండై
సారంగ నయనలందర
నేరుపుమై భంగపరుచు నీచుండదగున్. 6

చ. కలఁడొకవిప్రుఁడాపురినిఁ గాముని రూపము గొన్నవాఁడు స
త్కులజుఁడు నీతికోవిదుఁడు కూరిమినేర్పవాఁడు విద్యలన్
విలసితసత్ప్రభావమున విశ్వమయున్ననుగొన్నవాఁడు స
త్కలితయశో మహావిభవ కాంక్షసమన్విత చిత్తుఁడిత్తరిన్. 7

శా. వేదంబే పరసాధనంబనుచు నావిప్రుండు లోనెంచుచున్
వాదించు న్దగబండితోత్తములతో వాంఛాపరిపూర్ణంబుగన్
సాధింపం గనునూహసేయు మదిలో సారాంశమే ప్రొద్దునన్.
బోధించు న్దన శిష్యవర్గముల కాబుణ్యాత్ముఁడయ్యంశమున్ 8

సీ. ఆతనిభార్య యత్యంత గుణోపేత
చిత్తశుద్ధిని గుణశీల సీత
రూపయౌవనముల రూఢిగాంచితి కాంత
వికచాబ్జనేత్రి యవ్విప్రకాంత
గానాదివిద్యల గమలాసనునిరాణి
సరసభాషిణి భూమి సురునిరాణి
పతిబాయనన్నడి సుచరిత్రమున శిప్రరాణి
పరులన్నలను విప్ర వరునిరాణి

గీ. అట్టిగుణవతి తనకు నర్ధాంగలక్ష్మి
యగుట కెంతయు భూసురుఁ డాత్మలోన
సంతసించుచు నుండును జింతలేక
లచ్చిమగనిని గనిన బ్రహ్లాదు భంగి. 9

సీ. భూతదయయెజూడ బుణ్యమార్గంబని
యెంచి మన్ననజేయు నెల్లజనుల
సత్యంబె పరలోక సాధనంబనియెంచి
యనృతంబులెప్పుడు నాడనోడు
పతిభక్తియే యిల సతులకు సర్వమా
వ్రతమనిగొల్చును వరుని నెప్పుడు
శుచియె తరుణులకిల శోభాప్రదంబంచు
బరిశుద్ధముగనుంచు భవనమెల్ల

గీ. నట్టి సుగుణంబులకు నిల నాటపట్టు
నాఁగ విలసిల్లు నయ్యేలనాగ బుడమి
కాంతుఁడొకనాఁడు గన్నులఁ గాంచి యొడలు
మరచి గతచేష్టుఁడయ్యె నవ్విరహమున. 10

ఆ. వె. అత్తఱిఁ దనమిత్రులందరి రావించి
యుచితపీఠములపై నుండఁజేసి
యొఱుకఁజేయఁదొడఁగె నీగతి సవిప్రి
కాంతఁ దానుగనుట క్రమముగాను. 11

చ. కనుఁగొనినాఁడ విప్రకుల కాంతనొకర్తుక మిత్రులార నా
మనమున నెంచిచూడ జితమన్మథులైనమునీంద్రవర్యులన్
మనముహరించి దాసులుగ మాటలచేతనె జేయజాలు నా
మనముహరించుటద్ది యణుమాత్రముగాదె? సతీలలామకున్. 12

ఉ. ఏమహనీయుఁడీయువతి కెన్నఁగఁ దండ్రియొ తల్లియెవ్వతో
యేమహనీయ లీలలన కేర్పడ సోదరులై జనించిరో
యేమహనీయ సీతగుణి యెంచి వరించెనొ ప్రాణనాథుగా
నామహనీయు లియ్యలను నారయనెంతటి భాగ్యవంతులో. 13

చ. తపమొనరింపఁగావలదె ధాత్రి సృజించెడి ధాతయైన బల్
దపమొనరింపఁగావలదె ధారుణిఁబోషకుఁడైన విష్ణువున్
దపమొనరింపఁగావలదె ధాత్రివినాశకుడైన సాంబుఁడు
విపులమృగాయతాక్షి నరవిందముఖిం దగఁజెట్టఁబట్టఁగన్ 14

తే. గీ. దానిఁగూడంగవలెనన్న తలఁపునాదు
మనముననునాటి విరహాగ్ని జనకమయ్యె
గాన మీరలు నాయెడఁ గరుణతోడ
నూహ నెద్దేనిఁజేయుఁ డాయువిదఁగూర్ప. 15

తే. గీ. రాజ్యమేలను ధనమేల భోజ్యమేల
జీవన మదేల దేహంపు జీవమేల
దావిలేసట్టి కుసుమముల్ గావెతలఁప
విడుతు నన్నిటి నక్కాంతఁ బడయకున్న. 16

క. అన విని సఖు లావిభునెడ
ఘనమా స్నేహంబుఁదోఁపఁ గలుషములేకన్
మన మలర జేయనిట్టుల
వనితను దెచ్చెదమటంచు వాక్రిచ్చి రొగిన్. 17

ఉ. చూతువుగాక మామహిమ సూర్యతనూజుఁడు నడ్డువచ్చినన్
భీతిలజేయఁజాలు నలభీముడు దానట నడ్డువచ్చినన్
శీతకరాననుం స్వవశువజేయఁగఁ బార్థుడు నడ్డువచ్చినన్
భీతిలఁజేసి తెచ్చెదము భీరులమంచుఁ దలంచితేసఖా 18

క. కుందంగవలదు నీవిక
సందియ మించుకయులేక చయ్యన మేమా
యిందుముఖిఁ దెచ్చి నిన్నిక
బొందంగాఁ జేతుమయ్య భూవర వినుమా. 29

తే. గీ. నీదుకోర్కెను దీర్పంగ నేరకున్న
జన్మమేలను మాకిక జావుమేలు
దెచ్చువారము కాంతను దేకయున్న
జచ్చువారము నమ్ముము జనవరేణ్య. 20

కం. అనిపలికిన భూమీశుఁడు
వనితారత్నంబు దనకు వశమయ్యెగదా
యని సంతసించి వారలఁ
జనుమనెఁ ద్వరలోనెకోర్కె సఫలముజేయన్. 21

ఉ. వారలనంపి భూవిభుఁడు వాంఛలుదీరగ నాత్మలోన నా
చారుమతిన్ సుభాషిణిని జంద్రముఖిం గనకాంగి సువ్రతన్
నారెకుసారెకుం దలఁచి స్వాతిని ముత్తెపుచిప్పలట్టుగా
వేరుపనుల్ దలంపకను విప్రసతిం గొనియాడు నీక్రియన్ 22

సీ. అహిభూషణుం డితం డతిభయంకరుండని
నాథు బాసెనె శివునారియొక్కొ
అన్యభామలఁగోరు నతిజారుఁ డితఁడని
కంసారిబాసిన కమలయొక్కొ
గౌతము భార్యను గామించె నితఁడని
వరునిఁబాసిన వజ్రిభార్యయొక్కొ
యెల్లవారిని జాల హింసించు నితఁడని
కంతుఁబాసిన రతికాంతయొక్కొ
గీ. గాక యుండిన నవ్విప్రకాంత కిట్టి
యంద మెట్టులగల్గె నీయవనియందుఁ
జూడఁగాలేదె యెందఱో సుందరులను
వారలీచాన సరిబోలువారె యహహ. 23

కం. ఆసుకుమారి లతాంగిని
నాసతిఁగాఁ జేసికొన్ననాడె గతినుఁడౌ
నాసుమబాణుని నాకిక
దాసునిగా జేసికొన్న ధన్యుఁడఁగానే. 24

ఆ. వె. సఖులు నన్నుబాసి చాలదినములాయె
నింత జాగుసేయ నేమికతమొ
వార లొక్కవేళ వనితను దేలేక
సిగ్గువడిరొ నన్నుఁ జేరనకట. 25

చ. జడియఁగనేల మిత్రులిటు జాగును జేసితిరంచు వారు నా
యెడగల స్నేహభావమున నించుకయేనియు సంశయింపకే
వెడలిరి పంతముల్సెలఁగ వేగమె దత్తుము చాననంచు నీ
తడవుకుఁ గానిరంబరియ ధన్యునిగా నను జేయనేకదా. 26

కం. అనియిట్టులఁ దనమనమున
మనుజేశుఁడు దలచుచుండ మానినికొఱకై
జనినట్టివార లచ్చట
వనితను జూడంగ గంతువశులై మదిలోన్. 27

కం. ఊహాసేయంగఁదొడగిరి
సాహసమున నైన మిగుల సమ్మతి నైనన్
బాహుబలంబుల నైనను
నాహా! నృపు మోసగించి యాతివనుబడయన్. 28

కం. తమయూహ నొకనికొక్కఁడు
సమయోచితముగను దెలుప సమకట్టి వెసన్
భ్రమజెంది యున్న నృపుకడ
దమప్రజ్ఞలు దెలుప జనిరి తగనీరీతిన్. 29

సీ. పడరానికష్టముల్ బడి యెట్టకేలకుఁ
గంటిమిమిత్రమా కాంత నేము
కన్ననేమిఫలంబు గల దామెకాంతుండు
విషవకుండు నెల్లవేళలందు
గానసీవాతని ఘనదూరమొందేని
బంపియాప్తుల భద్రపతిరేత్రి
యాశయమెరుగంగ నతిపనొకర్తుక
జనుమను మాచాన సమయమరసి
గీ. ద్యాసనొనఁగూడుకార్యంబు ధరణినాథ
అటులగాదేని స్వయముగా నామెకడకు
మనమెబోదముగాన నీమనమునందు
చింతనొందగవల దల చెడుగూర్చి 30

కం. అనినుడివిన భూమీశుఁడు
మనమునహర్షించి వారిమాటల కెల్లన్
దనచారులలో నొక్కని
ననిపెను భూసురుని బిలువ నతివేగముగన్. 31

చ. వెడలెం జారుఁడాపుడమివేల్పుని భూతదయాంతరంగునిన్
విమలవినిత్యసత్యరతు వేదపరాయణుఁ గాంచితద్దయు
న్నడకువఁతోఁపఁగా నృపతి యాజ్ఞను దెల్పిన నాలకించి యా
పుడమిసురుండు చింతిలెను భూవిభునాజ్ఞకు నాత్మనిగతిన్. 32

ఆ. వె. నృపుఁడెన్నఁడు మిగుల నీచులకాప్తుండు
ధర్మకార్యమున్నఁ దలఁపు లేదు
అతఁడు నన్ను బిలువనంపఁ గారణమేమి?
యెట్టికీడుసేయ నెంచినాడొ. 32

మ. జగదీశుం డగుచక్రియుండఁగ మదిన్ శంకింపనాకేటికిన్
నగరే బ్రాహ్మణులు విన్నచో నిటులనే నాలోచనల్సేయగా
నగరాజంబును నెత్తడే తృణముగా నందాములన్ గొనఁడే
పగయే నాపయి లోకబాంధవుఁడున్ భక్తుండగానే భువిన్. 34

ఉ. ఈగతిఁ జింతనల్సలిపి యెప్పటిధైర్య సమన్వితాత్ముఁడై
జాగొనరింపకే మిగుల సత్వగుణాతిశయాంతరంగుడై
సాగఁగఁ బంపి యానృపునిచారుని నత్తును బ్రొమ్మటించుఁ దా
నేగుట భార్యతోఁ దెలుప నెంతయు భీతిలి యామె యిట్లనెన్. 35

చ. ఎరుగుదువీవు నాథ మఱి యేలిక దుర్గుణుఁడంచు లెస్సగా
నెరుగుదు వెవ్వరాతనికి నేర్పడమిత్రులొ వారిలొక్కఁడన్
దురుసుతనంబునన్ మిగుల దూలఁగనాడిన లెక్కసేయకన్
సరస మృదోక్తులంబలికి సంచలితాత్ముల వారిఁజేయుమా. 36

కం. అని యిట్టులాడు దనసతి
వినయోక్తుల వినఁగనలరి విప్రోత్తముఁడా
వనితారత్నముపైఁ దన
యనురాగము దెలుప నిట్టులనియెను బ్రేమన్. 37

ఉ. సంతసమందితిన్ గుసుమసారము గ్రోలు మధువ్రతంబు నా
నెంతటి భాగ్యవంతుడనొ యిట్టిసతీమణి చెట్టఁబట్టఁగా
నెంతటిహీనజాతి తరువైన సుగంధపుమ్రాకు గల్గునా
చెంతనెయుండఁ దావినది జేకొనిగాంచదె సుప్రసిద్ధియున్. 38

తే. గీ. వరుఁడు యిటులాడ లజ్జాభివదనయగుచు
సాహసముదక్కి యొక్కింత చంద్రవదన
మధురమృదువచనములతోడ మగనిజేరి
నమ్రభావము దోపఁ దా ననియెనిట్లు. 39

తే. గీ. తగునె యిటువల్క మీబోటి ధర్మవిదులు
మంచిగంధపు తరు వేను మహినిదైన
దావి నిచ్చిన యీశుఁడ వీవుగానె
ప్రజ్ఞ యేరిదొ జూడుమో భవ్యచరిత. 40

తే. గీ. జాగుసేయకు మోనాథ జనుము వేగ
నృపుఁడు గీడేమిజేయునో నీకునచట
నీవు వచ్చెదునందాక నేను నిను
గొల్చుచుందును శుభమీకు గూర్పకోరకు 41

కం. అని యీగతి భీతిల్లెడు
తనసతి భూసురుఁడుఁజూచి ధైర్యోపేతన్
జనుజేయ నిమ్మెననుచును
దనమనమును నెఱుకఁజేసిఁ దగురీతిన్. 42

మత్తకోకిల. ధర్మమే జయమందునెప్పుడు ధాత్రినెంచెదువాఁడ దు
ష్కర్ము లెవ్వరిజేత నిమ్మహి గాసినొందఁడు గావునన్
నిర్మలంబగు మానసంబున నిత్యకీర్తిని దెచ్చు స
త్కర్మ లెప్పుడు జేయఁగోరుదు గానవీశుఁడు గావఁడే. 43

తే. గీ. కాన వగవంగ బనిలేదు కాంత నీవు
భయ మొకించుకయును లేదు జయముగాంతు
బోయివచ్చెదననుచు నాపుణ్యశీల
యనుమతినిబొంది విప్రుండు జనియె నపుడు. 44

ఉ. వచ్చుచునున్న విప్రుని సుభాషితునుజ్జ్వల రూపయౌవనున్
హెచ్చుగ నభ్యసించుటను హీనతనొందని సత్కళాధనున్
ముచ్చటఁగొల్పు లేనగవుమోము గలాతని జూచిరాజు తా
నచ్చెరువొంది యాగతిని నందరు విన్నను బల్కెనయ్యెడన్. 45

సీ. తపము విఘ్నముగాఁగఁ దల్లడమొదవంగ
గానల న్బాసిన గాధిసుతుఁడొ
వేదం బవనిజాల వికలమైపోవంగ
గావ నేతెంచిన కమలభవుఁడొ
హరునకు వెఱచి దా నన్యరూపమునొంద
భువికి నేతెంచిన పుష్పధనుఁడొ
తనపత్ని యితరుల దాసిగాగనుజూడ
గాలేక యిటకేగు గాన్పుసుతుఁడొ

గీ. కాని సామాన్యనరుఁడుగా గానబడఁడు
యిట్టివానిని వంచించు టెట్టులయ్యె
యూహ సేయఁగఁజాలకె యున్నవాఁడ
జూపు డెద్దేనిదారి నోసుహృదులార.

తే॥గీ. అనుచు బల్కెడు నృపుజూచి యతని సఖులు
వీడసంగను నెంతని విన్నవింప
ధైర్యమొక్కింత బూని యాధరణినాథు
డుచితసత్కారముల జేయ నూహ జేసి. 47

క. వందనము బ్రాహ్మణోత్తమ
వందనమిదె గురువరేణ్య వరగుణశీలా
వందనము సుగుణవాలా
వందనమొనరింతు నీకు వాంఛలుదీరన్. 48

ఉ. మిక్కుటమైన భవద్యశము మించెను సర్వదిశాముఖంబుల
న్నెక్కడ విన్న నీచరిత మే వినిపింతురు నీదుశిష్యులే
దిక్కున గన్నమున్న గనుతింతురు నిన్నె మహీసురుండని
వెక్కుడుబుణ్యశాలివి మహీస్థలినీకొకరుండునసాటియే 49

క. దానము నృపకార్యానుసం
ధానమునన వరత భగవ దంఘ్రిసరోజ
ధ్యానము కవి జనఘనస
న్మానము నీయందెగలవు మాన్యుడ వనఘా. 50

క. ఈవిధమున ననినందన
భావంబున సంతసించి బ్రాహ్మణవరుఁడా
భూవిభున కభిముఖుండై
దీవించెను యిల్లుదనదు దివ్యమహిమచేన్. 51

క. శ్రీవరుఁడు లోకవంద్యుఁడు
సాకేతపురేశుఁ డఖిల జగదీశుండున్
భీకర రాక్షస హరుఁడిల
నీకిడుత సిరులు యశము నిక్కపుబ్రేమన్. 52

ఆ॥వె. దీనవలిటు పల్కి తేజోధురీణుఁడై
గూరుచున్న ద్విజుని గూర్చి రాజు
విన్నవింప దొడఁగు వినయంబు దోఁపంగ
మిథ్యకథనమిట్లు మేలుగోరి. 53

సీ. భూసురోత్తమ విను పుణ్యతీర్థంబైన
కాశికాపురిలో నివాసుఁడైన
రాజశేఖరుఁడను రాజపుంగవునకు
మిత్రరంజనుఁడను పుత్రుఁడుండె
సకలశాస్త్రములందు సారాంశమంతయు
గ్రహియించి నాఁడట మహిఁ జెలంగి
యాతని నెల్లైన నల్లుఁగా బడయంగ
జనియించె గోర్కె నా మనమునందు

గీ. కాననిప్పుడు నరిమురి గాశికేఁగి
వానిగుణరూప సంపద వరుసఁజూచి
అర్హుఁడగునేని సందేశ మానతిచ్చి
పుణ్యమొందంగ ముదమున బూనుమయ్య. 54

ఉ. భూవిభుఁడీగతింబలుక భూసురవర్యుఁడు చింతనొంది నే
నేవిధి బోదుగాశికిపుడేగతి దెల్పుదు భార్యతోడ నీ
భూవిభునాజ్ఞ దాటగను బోలదు పీడతి క్రూరుఁడంచు నా
భావజగర్భ భంజనుని బ్రార్థనఁజేసెను విశ్వనాథునిన్. 55

తే॥గీ. భానువారము గాశికి బయలుదేర
కార్యసాఫల్య మానని వార్యముగను
గాననను బంపు యత్నంబు కాంక్షతోడ
జేయుమోరాజ బోవంగ సిద్ధపడితి. 56

తే॥గీ చాలదడవయ్యె బూజకు సమయమయ్యె
దేవతార్చన సేయక తినెడువాఁడ
గాను గావున నాయెడ గరుణతోడ
సెలవొసంగుము బోయెద శీఘ్రముగను. 57

క. అని పల్కెడు బ్రాహ్మణు గని
వినయముదోఁపంగ నృపుఁడు వేడుకమీరన్
జనుమని వందనముల నిడ
ననఘుండా విప్రవర్యుఁ డలమటజనియెన్. 58

చ. కనుగొని బ్రాహ్మణుండుమది గాతుకమొప్పగ జీరనామెయున్
ఘనతరరాగ సంజనిత కాంక్షమెయిన్నె నెడురేగి ప్రాణనా
థుని పదయుగ్మముం గడిగి తోరపుబల్కుల దృష్టిజేయనా
వనజదళాక్షితో నతఁడు వారక దెల్పెను రాజునానతిన్. 59

గీ. ప్రాణనాయిక వినుమేను ప్రభువునాజ్ఞ
శిరముధరియించి కాశికి నరుగవలయు
నచట యువరాజు దనకన్య కర్హుఁడైన
వరుఁడగునొకాడొ రూఢిగా నరయుకొఱకు. 60

క. వినుమతని యాజ్ఞ మీరిన
ఘనమహోపాగ్ని జనిత కలుషాత్ముండై
మనలను జిక్కులు బెట్టెడు
పనివినియెదనతివ సీదుపంపున వేగన్. 61

చ. తనవిభుఁడిట్లు పల్క వనితామణి యెంతయు గంపితాంగియై
ఘనమగుశోకవహ్ని బడిగ్రాగుచు నేమియు బల్కజాలకన్
దనువున నెల్లెడం జమట దద్దయు గ్రమ్మ గళావిహీనయై
గొనగొననేడ్చి డస్సిమరి గొంతవడిన్నిలు వంగనోపకన్. 62

ఆ. అశని పాతనిహతమా కదళికభంగి
కార్ముకా హతమైన క్రౌంచిపగిది
జ్యానినాదము విని యడుగు నేణంబన
మూర్ఛపోయెనట్టె ముదిత యపుడు. 63

గీ. మూర్ఛపోయిన సతిసేద దీర్చనతఁడు
తగిన యుపచారములజేయ ధైర్యమూని
కనుల విచ్చియు దననిజకాంతు జూచి
జాలిజనియింప నిట్లనె చంద్రవదన. 64

మ. తగునే నన్నిటుడించిపోవ నిచటన్ ధర్మంబె ప్రాణేశ్వరా
మగువల్ భర్తలబాసియుండ నిలలో మన్నించు వారెవ్వరీ
జగమందీశ్వరుఁ డొక్కఁడే సతులకుం జర్చింపగాంతుండు దా
నగుటన్ నీవెరుగంగ నేరనిదియే యందంబె యూచందముల్. 65

శా. ధర్మాధర్మ విచక్షణాపరుడవో ధాత్రీసురోత్తంసమా
కర్మంబెట్టులనుండెనో నిజమొ యీగాశీప్రయాణంబు నా
మర్మంబున్ దెలియంగగోరి నుమటో మార్తాండ తేజోనిధీ
నర్మాలాపము లాడగోరితొకదా! నాథామనోహారకా. 66

గీ. నిన్ను నెడబాసి నిమిషంబు నిలువనోప
భయము జనియించు మదిలోన బ్రాణనాథ
నన్నునొంటరి నుంచుట న్యాయమగునె
ప్రాణములు నిల్వవిక నీదుపదములాన. 67

క. కాశికి బోవలెనని వి
శ్వేశుని దర్శింపవలెను విధిగా ననుచున్
యాశ జనించెను మది ప్రా
ణేశా గొనిపొమ్ము వత్తునిక్కము నీతో. 68

గీ. ఇట్లు చింతించి తను గాశికేగనీక
మనము నెరియంగజేసెను మానవతికి
ధైర్యజనకంబులగు నెన్నొతగవు లిట్లు
నుడువదొడగెను వడివడి దడయకతఁడు. 69

ఉ. భర్తప్రయాణమా టరసి భార్య తనంతనెవచ్చి యాతనిన్
కీర్తిసుఖాంబులం జయము కేవలమున్మదిగోరి యంపి దా
నార్తిని జెందకుండుటయె యార్యులు మెత్తురు దానవామె స
ద్వర్తినియంచు బేరుగను వాదమునియ్యెడ జేయబోకుమీ. 70

సీ. పయనమయ్యెడువేళ భార్యతావచ్చెద
ననుచు నడ్డముబెట్టు టద్దియొకటి
తరలిపోయెడువేళ చిఱుతక యొకతేను
చును వెంటనంటి వచ్చుటయు నొకటి
వెడలెడునవ్వేళ వృద్ధబాంధవు లెవ్వ
రైన వెడలకుమంచు ననుటయొకటి
పోవునామమయాన బోరుగువా రెవ్వరు
నైన నెచ్చటికన్న నద్దియొకటి

గీ. యిట్టివప సూచకంబు లెయ్యెడలనగుట
నెరుగవే నీవు ప్రేమచే నిట్టులనగ
తగవె? శీఘ్రంబె వచ్చెద. మగువనాకు
శలవొసంగుము బోయెద జయముగాంచ. 71

మ. అనుచుం బల్కెడు నాథుజూచి యపుడయ్యబ్జాక్షి చిత్తంబునన్
ఘనలజ్జాన్విత యయ్యుగాని విభుపై గాంక్షన్నివారింపగా
జనలేకుండియు నెట్టకేలకుమదిన్ శాంతింపగాజేసి యా
ఘనతేజోనిధితోడ నిట్లుబలికెన్ గాఢానురాగంబునన్ 72

మ. అపచారంబును జేసితిం బ్రియసఖా యానందసంధాయకా
కృపతో మన్నన జేయగావలెజుమీ కేల్మోడ్చి ప్రార్థింతునిన్
నెపమెంచంగను బోకుమీ యిటుపయి న్నిల్వంగ నోపంజుమీ
కపటంబింతయు లేదు మీ ప్రియకరా కారుణ్యరత్నాకరా 73

ధృవకోకిల. వినుతవాసవవైభవా పరవేధనాసుగుణోదయా
జనుము వేగమె గాశికిప్పుడు జాగరూకతతోడుతన్
అనిలశంకర చంద్రసూర్యులు నంబుజాసనమాధవున్
నినుసుఖాత్మునిజేయుగావుత నిత్యమున్ బ్రియచిత్తులై 74

చ. నిముసములేషలుందలప నిక్కము యేళ్ళు యుగంబులౌ జుమీ
శ్రీమనుహారిరుచు నీసుముఖ చంద్రుని జూడనినాడు నాకహా
కమలభవుండు నానుదుట గట్టిడియై లిఖియించె నీగతిన్
న్నమరులు మెత్తురా యనుచు నైనదలంపదుగా మనోహరా 75

తే॥గీ. గానినాయెడ బ్రాణేశకరుణతోడ
శీఘ్రమే రమ్ము జాగట జేసెదేని
నిలువనోపను ప్రాణము న్నిజము సుమ్ము
జయము జయకామనీకింక జయముజయము 76

కం. అనినుడివెడి తనసతిగని
యనఘుండా భూసురుండు హర్షాత్ముండై
జనియెను గాశికి బోవను
వినుతించుచు మనమునందు విశ్వేశ్వరునిన్ 77

ఉ. పోయెను నాథుని న్మిగుల బుణ్యచరిత్రుని గాంచియాతనిన్
బాయుట కెంతయున్ వగచి ప్రార్థన జేసెను విశ్వనాథునిన్
తోయజగర్భసన్నుతుని ధూర్జటి దివ్యకృపాధియౌనునా
కాయజగర్వగోత్రపవికాంచనశైలశరాసనున్ హరున్ 78

ఉ. భావజభంజనా పరమపావనయో జగదీశ శంకరా
దేవపరాత్పరా వరద దీనదయాపర చంద్రశేఖరా
బోవుచునున్నవాడిపుడు బుణ్యజనాన్విత వారణాశికిన్
గావగదయ్య నావిభుని గౌరిమనోహర మంగళాకరా 89

ఉ. నీరజనాభ మౌని జననిర్మలమానసపద్మబంభరా
ధీరయశోదపుత్ర హరిదివ్యపరాక్రమ నందితార్జునా
సారసనేత్ర గోపకులచంద్రమ నావిభుగావవే కృపన్
గోరిభజింతు నిన్నెపుడు గోకులవర్ధన కంసమర్దనా 80

చ. ఎటుజనుదాన గోనికిపుడెవ్వరు దిక్కిక ప్రాణనాథ నీ
విటకెపుడొత్తువో మరల నెన్నడుగాంతునో నీముఖాబ్జమున్
బటుతరమైనదుఃఖముల పాలిటనన్నిక జేసిపోయితే
కటకట యిట్టికష్టములు గాంచగదా కలనైన దైవమా. 1

సీ. నీవాక్యములతోడ నిండనిగేహంబు
శారికలేని పంజరముగాదె
మహినీసుముఖచంద్ర రహితమౌ గేహంబు
తిమిరావృతారణ్య సమముగాదె
నీవేదవాక్కులు నేర్పులేనిగృహంబు
కమలజుగనని నాకంబుగాదె
నీపదాంకితముల నేలమిగాంచని గృహం
బిలసబ్జ శూన్యమౌ కొలనుగాదె

తే॥గీ. నిన్నుబాసిన సుచరిత నిక్కముగను
కాంతుబాసిన భూమిజ గాదెతలప
నాథసుచరిత్ర సరసిజ నాభుడెపుడు
దెచ్చునిన్నిట కాపుణ్య దినమదెపుడో. 82

ఉ. ఈగతిపెక్కుభంగుల నిజేశ్వరునిందల పోసియన్యమా
భోగములెన్నియో గలుగ బుణ్యచరిత్ర యవన్నియుఁబరి
త్యాగమొనర్చి యీశ్వరుని ధ్యానముజేయుచు నిమ్మహీస్థలిన్
యోగినియై చెలంగు దనయోగ్యత నార్యులు సన్నుతింపగన్. 83

ఉ. భూసురుడేగుటన్విని నగభూవిభుడెంతయు నాత్మనాతనిన్
మోసముజేసి యంపుటకు మోదమునొందుచు మోహనాంగియా
దాసికొకర్తుకంబి లచిధాత్రిసురోత్తము భార్యజూచితా
నాసనుజెందు టన్నుడివి యామెనొడంబడ జేయునావుడున్. 84

సీ. భూనాథవినుమేను బోవుటకింతయు
వెనుకదీయను నాదు మనవివినుము
దైవసమానుండు ధరనామెకాంతుండు
యలఘుచరిత్రుండు ననఘుడతడు
భూసుతాదులసరి బోలుపతివ్రత
సుచరిత్ర మహినామె సువ్రతాఖ్య
పరులుసోదరులని భావంబునందున
నిరతంబు నెన్నెడు నిత్యపుణ్య

గీ. గాననామెను గోరంగ గష్టమొదవు
ననుచుభయమందుచుంటి నామనమునందు
నుచితమూహింప దగుదీవు యురుగుణాఢ్య
మరలవచ్చెదననుచు నామగువబలుక. 85

ఆ॥వె. ఇట్టులామెయనుట కెంతయు గోపించి
నిష్ఠురోక్తులెన్నొ నెలతనిట్లు
బలుకదొడగె నపుడు భయజనకంబుగా
విన్నమిత్రులెంతొ వెఱగునొంద. 86

శా. స్త్రీలంజంపుట పాపమంచు మదిలో జింతించి యిప్పట్టునన్
జాలింజెందితిగాని నిన్ను దృటిలో జంపంగ లేకుంటినే
చాలుంజాలును నీతివాక్యములికన్ సంకోచముం జెందకన్
వాలుంగంటని దెత్తునేని భువి నీప్రాణంబు దక్కుంజుమీ. 88

క. వినుమిపుడె వేగబొమ్మీ
వనితారత్నంబు నింక వారకదెమ్మీ
యనినుడివి బరిపనామెయు
జనియెను భూసురునిభార్య సాధ్వింజూడన్. 89

ఉ. భూసురునింటి కెన్నెలత పోయి కనుంగొనె బ్రీతితోడ బ్రా
ణేశు కథారసామృతము నిచ్చలుగ్రోలుచు బొద్దుపుచ్చుచున్
భాసిలుచుండు విప్రకుల భామిని నామది హంసగామినిన్
వాసిగభూసురుం డరుణి బ్రాప్తసుభాషిని సువ్రతామణిన్. 90

చ. కనుగొనుటాయెనేవిధిని కాంతనుడాయుదు నేమిసెప్పుదున్
అనుపమనిత్యకీర్తి కిలనాకరమా సుగుణాంబురాశి యీ
వనితసుదర్శనంబిల నివారణజేయదె మత్కృతాఘముల్
అనుచును దాసియేగుటయు నామెనుజూచియు సువ్రతాఖ్యయున్

తే॥గీ. అతివ నీవెవ్వరిచ్చటి కరుగుదేర
గారణంబేమి నేవిన గోరుదాన
రమ్ము దయచేయు మిచట నోయమ్మనీవు
ననుచు బిలువంగ దాసి దా ననియెనిట్లు. 92

తే॥గీ. సువ్రతవు నీవు పుడమి పతివ్రతవును
నగుట నీతోడ జెలిమికి నాసజెంది
వచ్చియుంటిని నాపేరు భ్రమరయంద్రు
సుదినమయ్యెను నేడను సుదతియనగ. 93

క. పరపురుషు లన్నదమ్ములు
పరకామిను లెల్లనాకు భ్రాత్రికలు జుమీ
పరమతి కావుననాతో
నరయగ స్నేహంబు చేయ నొప్పగవలెనే. 94

చ. ఇలగల భూతసంచయము నెప్పుడజన్మము నొందజేయుచున్
బలమును తేజమున్నెసగి భాసిలజేయుచు నుండువాడు దా
నలజగదీశు డొక్కడగు టారసిజూడగ జాతిభేదముల్
గలుషములేని బాంధవులుగారె ? మహాస్థలి నెల్లప్రాణులున్. 95

ఉ. ఈగతిబల్కు దాసి మది నెంతయు సిగ్గును భీతినొందగా
సాగుచు నేమియుంబలుక జాలకనుండియు నెట్టకేలకున్
బాగగుమాటలం బలికి భ్రాంతిజనింపగ జేసివెన్కదా
నేగిన కార్యముం దెలుప నెంచి మృదోక్తుల బల్కెనీగతిన్. 96

మత్తకోకిల. తల్లి నీవచనామృతంబును ధన్యనై తగగ్రోలితిన్
ఎల్లప్రాణుల బాంధవంబిల నేర్పడన్ వినగల్గితిన్
కొల్లలాయెను సంతసంబిక గోర్కెదీరగ నేను నీ
కెల్లవేళల భృత్యురాలుగ నిమ్మహిం జరియించెదన్. 97

తే॥గీ. మలినవస్త్రంబు ధరియించి మగువనీవు
కురులుదువ్వంగ నొల్లవు కోర్కెమీర
తిలకమైనను తీరుగ దిద్దవేమి
భూషణము లేలదాల్చవు పుణ్యచరిత. 98

తే॥గీ. అంతియేగాక నీదేహమంతమిగుల
వాడియున్నది జూడంగ వనిత నేను
మొలకలెత్తెడు చిరునవ్వు మోముబాసి
యుండగతమేమొ నాతోడ యువిదచెపుమ. 99

క. పతియలిగి మందలించెనొ
హితులెవ్వరు నైననీకు నెగ్గొనరించెనో
ధృతిచెడియుండగ గారణ
మతివా యేమగునో యంచు నరయుచునుంటిన్. 100

ఉ. నావుడు విప్రభామినియు నాదరమొప్పగ దాసిజూచి తా
నీవిధిబల్కె నాతి మన యేలిక పన్నుస గాసికేగెదా
నావిభుడాతడేగుటకు నార్తినిజెందుచు నున్నదాననే
నీవిధినంచు బల్కి మదినీశ్వరునిం దలపోసి వెండియున్. 101

మ. పతి దానన్యపురంబుకేగ వినుమీ భర్తృవ్రతంబు జూడదా
సతనింగావ బరాత్పరుం దనమదిన్నత్యంతమౌ భక్తితో [ప్రోచున్
సతతంబుం గొనియాడుచున్ హితమతిన్ సమ్మోదముం జెందు
నితరంబేమి దలంపకుండెడుజుమీ యింతేనియు న్నెచ్చెలీ. 102

సీ. పతియింటలేనిచో భార్యతానెప్పుడు
సరసాన్నముల దినజనదుసుమ్ము
మోదముతో మృదుశయ్య నిదురింపగారాదు
కురులు దువ్వగరాదుకోమరుమిగుల
తీరుగాగస్తూరి తిలకముంచగరాదు
కుసుమముల్ ధరియింప గూడదెపుడు
సొగసైన బంగరు సొమ్ములుంచగరాదు
గంధాదివస్తుల గాంచరాదు
గీ. విడెముసేయగవలదు వేడ్కమీర
బరులగృహముల నెప్పుడుదిరుగరాదు
చిత్రవస్త్రమాలెపుడు గైసేయరాదు
నవ్వగారాదు యిదె విను న్యాయపథము. 103

క. అని నుడివిన భూసురసతి
గనివచ్చినదాసి భ్రమరికయు దానగుచున్
ఘనస్నేహ మభినయించుచు
ననియెను తనయల్పబుద్ధి యగుపడనపుడున్. 104

ఉ. భూసురలెన్నగాపుడమి బుట్టిననాటను గోలెయాశ్రమా
వాసులుగాగనుండి మఱివాంఛలఱోయుచు దేహమంతయున్
గాసినిజెందజేయుటయె గాకమహీస్థలి స్త్రీలనివ్విధిన్
మోసముజేయుచుందురది ముద్దియ నీవెఱుగంగ నేరవో. 105

తే॥గీ. అట్టివానిని బతిగ జేపట్టుకంటె
బ్రహ్మచారిణివై యుంట పరగలెస్స
యౌవనంబంత నీగతి నడవిపాలు
జేసి మనకెటులనగ రాజీవగంధి. 106

ఉ. పేర్మిదలంప దైవికము బేర్మది యారయ గాంచుసూన్యముల్
భామరోగాన నా మనమువాయిక నుండెను నామనోహరున్
గామ వికారమగ్నలగు కాంతలచెంతను నీదువాక్యముల్
గోమలిచెప్పగానగును కూరిమి విదురు వారలెల్లరున్. 107

చ. ఘనతిమిరావృతంబునగు కానజరించెను నట్టివానికిన్
వనజహితోదయంబున నపారసుఖం బొనగూడుచాడ్పునన్
ఘనవిపదంధకారమున గ్రాగుచునుండెను కాంతకెప్పుడున్
తననిజకాంతు దర్శనము తద్దయుగూర్చు ముదంబుసౌఖ్యమున్

చ. అనవిని సువ్రతాఖ్యగని యాదరమొప్పగ దాసియిట్లనెన్
ఇనుడుదయింప లెస్సయగునింతిరో! యట్లుదయింపకున్ననా
ఘనతిమిరంబు బాపికొన గాంచజనింపగ నెవ్వరేనియా
వనమునుబాసి యన్యపురవాసము జేయదలంపబోరొకో 109

క. అనుదాసిజూచి సువ్రత
యినుడేయుదయింపకున్న నెల్లజగములున్
ఘనతిమిర నిలయములెకద
వనితా సుఖమెట్లుగల్గు వనముంబాయన్ 1'0

తే॥గీ. అంతియేగాక వినుమి యోకాంతమనము
అరసి జూడంగ నినుడొక్కడగుటజేసి
వనముబాసిన నందె నివాసమున్న
వానిగోరియె కదయన్న వనరుహాక్షి. 111

శా. రేయింభానుడు నుండునో ప్రియసఖి రేయింబ్రకాశింపగా
జేయంజాలవొ చంద్రతార లెలమిన్ చెల్వొందు దీపాదులున్
హాయింజెందమె వాటిగంచు బుడమిన్ హాస్యంబొ సృష్టింగడున్
హేయంబంచు దలంపజూచెదు గదా యింతేని యూహింపకన్.

తే॥గీ. అనుచు భ్రమరిక వల్కంగ నపుడునగుచు
సువ్రతయు నామెనింకను శోధజేయ
నెంచియుక్తియు మిక్కిలి నేర్పుగదుర
నుడువదొడగెను నీగతి వడిగనపుడు. 113

చ. ఇనునికళాంశమేశశియు నింపుగ తారలు సంగ్రహించితా
మినుడపరాబ్ధికందనగ నెంతయు వెల్గెడు మాడ్కిజూడగా
నినుడుదయామయుండగుట నెచ్చటకేగిన నుర్విసంతదా
ఘనముగ వెల్గజేయుని వికల్పనజేసె నటంచు నెంచెదన్. 114

తే॥గీ. గ్రానవేరేయి బ్రజలెల్ల గాంతవినుము
నిత్యకృత్యములందక్క నితరమైన
పనులగావింప నేరక పండియుండి
భానుడుదయింప లేచుట పడనిగనవొ. 115

ఉ. దీపమటంచు బల్కితివి దీపముబోల్తురె భానుతోడనా
దీపపుకాంతి తైలగుణ దీపితమేకద నద్దివెల్గగా
నోపున తైలమింక గనునూహ నొసెర్పుము మానసంబునన్
లోపమదింత గల్గునొకొ లోకసుబాంధవు కాంతికెప్పుడున్. 116

తే॥గీ. అనుచుబల్కంగ దాసిదాననియెనిట్లు
చదువునేర్చిన నీతోడ సమముగాగ
నుక్తులంబల్క జాలక నున్నదాస
వినుము నారాక గారణ మనుచునగుచు. 117

ఉత్సాహ. అతివ రాజునిన్నుజూచి యాసజెందియున్నవా
డతనినీవు జెట్టబట్ట నర్హమంచు నెంచెదన్
హితముదెల్పు చుంటివినుము హేయమంచు నెంచకన్
క్షితిని మమ్ముసంతసింప జేయుమమ్మ రాణివై. 118

ఉ. ఈవిధిబల్క సువ్రతయు నెంతయు గోపము భీతినొందుచున్
భావమునందు నీశ్వరుని భక్తిమెయిందలపోసి యాపయిన్
భూవిభునెంచి రావణుని భూమిజదిట్టిన మాడ్కిదోపగా
జీవమునందు నాసవిడి చింతను జెందక పల్కె నీగతిన్. 119

చ. నృపుడవినీతుడో చెలియ నీచుడు దుర్మతి వానినెన్నగా
కపటియుక్రూరుడున్ఖలుల గర్వమదాంధుడు నెట్టివారికి
న్నపకృతిజేయగా వెరవడట్టి నరాధము జెట్టబట్టునా
చపలమతిన్కిరాతుకడ జక్కని వేరముతోడ బోల్పనా. 120

తే॥గీ. అట్టినీచుని దాసి వీవగుటనాకు
గరపబూనితి వీగతి కానిపనులు
చాలుచాలును హితములు జాలునింక
పొమ్ము నాతోడి మాటలు పొసగవింక. 21

క. అనియిట్టులాడు సువ్రత
గనుగొని భ్రమరికయు సిగ్గు గదురగనపుడున్
జనియెను రాజుంజూడగ
ఘనమహా హరి పాదనుడాయు కరిగతిదోపన్. 122

వ్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధికజని తాంద్ర కవిత్వ ధారా కౌశలుండును, పరమభాగవత శ్రేష్ఠుండును, చిత్రలేఖ కళానిపుణుండును, గాన విద్యాభి లాషుండును, నగు పెదపాటి వేంకట చలపతి జ్యేష్ఠపుత్రి వెంకటరమణ ప్రణీతంబైన సువ్రత యందు ప్రథమాశ్వాసము సమాప్తము.

శుభమస్తు అవిఘ్నమస్తు.

సువ్రత.

ద్వితీయాశ్వాసము.

తే॥గీ. దాసియేగెను మనకేమి మోసమగునో
యనుచు సువ్రతయంతయు నడలుచుండి
కొంతదడువుకు ధైర్యంబు కుదురుపరచి
చింతనలుజేసె నీగతి జిత్తమునను. 123

చ. ద్రుపదనృపాలపుత్రి తను దీనతవేడగ గావలేదొ తా
నపరిమితానురాగమున నార్తి నడంచగ లేదొ సీతకున్
చపలమృగాక్షి చంద్రమతి జాలవిధంబుల గావలేదొకో
కృపకు వెలింతియే దలప గేశవుకిమ్మహి గొంతనేటికిన్. 124

క. అని యీగతి పలువిధముల
దనమనమును దిట్టబరచి దైవము నెమ్మిన్
వనితారత్నము దలచుచు
దినమంతయు గడపనెట్లో దీనవదనయై. 125

తే॥గీ. గడపియారేయి దననిజకాంతుమదిని
బహువిధంబుల దలపోసి తహతహపడి
యెట్టకేలకు నిదురింప నెంచితనదు
యుత్తరీయమె శయ్యగా బొత్తుపరచి 126

ఉ. ఎంతటిపాపకర్మములు నీన్నృపుడిప్పుడు జేయనెంచెదా
నెంతటిక్రూరమానిసియొ యిట్టినరాధము డేలుపట్టణం
బింతటి పాపభూమియని యెన్నగ నెవ్వరికేనిశక్యమే
సుంతయు వెన్కదీయకిక సూటిగకాశికి బోవలెస్సయా. 127

చం. ప్రియునిను బాయుటాదిగను బెక్కులుదుఃఖము లొందుచుంటినా
భయమిట దీర్చువారెవరు బాధలమాన్పెడువారలెవ్వరే
క్రియనిటనుండ నోపుదును కించలవీడియు నిశ్వరున్ మదిన్
నయముగనిల్పి నిన్నటగనన్ జనుదెంచెదవారణాశికిన్. 128

క. ఈరీతి పెక్కుభంగుల
నారీమణిదలచుచుండ నడిరేయినటన్
ద్వారము తెరువుమటంచును
క్రూరుండొక్కండు పెద్దకూతలు పెట్టెన్. 129

చం. అదివిని సుచరితామణియు నంత్యము గోచరమా భయంబుతో
హృదయము ఝల్లనన్ దనదుహీనదశన్ బలుమారుదూరి నీ
వదయుడవైతివే యిటుల నార్తజనావనయంచు బొక్కుచుం
దుదకొకరీతి ధైర్యమది దోచగవారలతోడనిట్లనెన్. 130

ఆ॥వె॥ అన్నలార యొంటి నున్నదానను నేను
నాధుడింటనులేడునాదుమనవి
నాలకించిమీర లతనిరాక నెఱింగి
వచ్చుటదియె ధర్మవర్తనంబు. 131

తే॥గీ॥ అంతియేగాక నొంటరులైనపడతు
లన్యపూరుషుజూడంగ నద్దరేయి
లోపమందురు పెద్దలు లోకమునను
గానమిమ్ముల నిప్పుడు గాంచరాదు. 132

చం. అదియునుగాక మీరెరుగనట్టి సధర్మములెందునుండునో
సదయమనస్కులార ననుసంతస మొందగ జేసిమీరలీ
సదనముకాయుటొప్పగును సత్వగుణాఢ్యులమిమ్ము వేడెదన్
మదినితరంబులో దలపుమానుడి మీకిల భ్రాతృకంజుడీ. 133

కం. అనిబల్కుసుచరితాఖ్యకు
వినయముబ్రేమయును గదుర విప్రాలమిదియై
మనవిజేసెడిట్టులనియెను
దనమనమును నెరుకజేయ దద్దయువేడ్కన్. 134

తే॥గీ॥ నీదుపతిజూడగా రాను నెలతనేను
అందకత్తెవునీవిలనోటజేసి
వచ్చితిని నిన్నుగన నాదువాంఛదీర
వాకిలిందీయు మికచంద్రవదన వేగ. 135

తే॥గీ॥ చంద్రవదనను నే నని సరగమీరు
బిలుకుచుంటిరి భానుని ప్రభలు దక్కి
చంద్రికశూన్యమయ్యెను చంద్రునందు
గానగాలేరు మీరు చీకటియెగాని. 136

చ. అనియిటుబల్కు సువ్రతకు నాదరమొప్ప నృపాలుడిట్లనెన్
వనితరొ శ్లేషగా బలుక వాంఛలు దీరునె యింకనా దెసన్
ఘనమనురాగ సూచకము గానొకమాటనుబల్కి ద్వారముం
జనుదెరువంగ పువ్విలుతుసాయకముల్ మదినన్ను వేచెడున్. 137

ఉ. ఇంతిరొనిన్ను నామదిని నెంచివరించిన వాడ నాపయిన్
బంతముసేయగాదగదు భావజుడెంతయు క్రూరుడై నసన్
వంతలబెట్టుచుండెనిక వాంఛలు దీర్చగనెంచవేని
సుంతయునిల్వజాలనుమి జూడుమినాదెస దాసుడన్ జుమీ. 138

ఉ. చక్కనిదానవీవగుట సారసనేత్రిరొ గాంచగల్గితిన్
జిక్కెమనంబు నీపయిని జేకొరజేయ వదేనిసౌఖ్యమున్
మిక్కుటమైన దుఃఖభరమింక భరింపగలేక నాదియా
చక్కనిదేహమంతకుని సన్నిధికేగెదు నిక్కువంబికన్. 139

తే॥గీ॥ మధురనేలెడురాజను మగువనేను
రాణివై యుండి సుఖముల రబసమునను
వడయునప్పుడె జమిసీదువ్రతముపండె
సువ్రతవటన్న నామంబుసుదతిచెల్లు. 140

క. అనియీగతిబ్రల్లదముల
మనుజేశుడువల్కుచుండ మానవతియుదా
ననియెనుదానిఁజూచియు
ఘనమన్వాయంబులెన్నొ గడలుకొనంగన్. 141

చ. నృపుడవునీవు నీప్రజల నిచ్చలుగాచుచు నుండివారనే
కపటపుమానవుండైన గాసిలజేయగ నెంచవానినీ
నిపుణతమందలించగను నెంచుట నొప్పగు నీవెయీగతిన్
చపలమతిన్ విరాళిగన సజ్జనసమ్మతియే మహీధవా. 142

ఉ. జానకిగాంచిరావణుడు చక్కదనంబె ప్రధానమంచునా
మానినిదైన నిర్మలపు మానసముం దెలియంగలేకదా
బూనుటనామెగూడగను పొందొనగూడమి యొండెగాకదా
దీనతజావడే రఘుని తీవ్రశరాళికి జిక్కిసోదరా. 143

చ. దపదనృపాలపుత్రి తనదృష్టిబడంగను గీచకుండుదా
నపరిమితానురాగమున నామెను గూడదలంచి యెంతయున్
చపలమనస్కుడై యనిలసంభవుచేబడి జావలేదొకో
నృపతి యివేటిచేతలిక నీతిపరుండవుగమ్ము భూస్థలిన్. 144

ఉ. భీతిదొరంగి దేవగురు పీనపయోధర తోరమించుటన్
పాతకియైనచంద్రుగతి భావమునందలపోసిజూడుమీ
గౌతముభార్యగోరచి కాంతునిపాట్లుదలంచిచూడుమీ
భీతిజనింపదేమదిని బెద్దలెవారలకన్న భూవరా. 145

చ. పరసతినెల్లనీమదిని భ్రాతృకలంచు సదాదలంచినన్
నిరతము భాగ్యసంపదలు నిన్నెడబాయకనుండు నీయెడన్
పరచిచరించినీవిటుల మత్తుడవయి దెలియంగలేనివో
సిరియునుసంపదాయువులు శీఘ్రమె నిన్నెడబాయు భూవరా 146

క. నీవీగతి బరసతులను
భావంబునగోరి పెక్కుబాధలబెట్టన్
జీవింప నేర్తువే యిల
కోవిదులెల్లరునునిన్ను "కుమతీ"! యనరే. 147

ఆ. రాజుదలప బ్రజకు రక్షకుండునుదండ్రి
రాజుదైవమిలను రాజు గురువు
వాడెయిట్టి తుచ్ఛవాంచల మునుగంగ
రాజె రక్కసులకు రాజుగాని. 148

తే. గీ. నీదు కులకాంత వినదామె నెమ్మనమున
నెంతగుందెడు నీకీర్తి యంతతప్పు
తొలగిపోవును యదిగాంచి మెలగలేక
గాన నీవిట్టికోర్కెల మానుమింక. 149

సీ. రాజతంత్రములు బల్ రక్తితో నడపుచు
నరికరిగుంపుకు హరియనంగ
ప్రజలనురక్షించు భారమంత వహించి
రమణీయమూర్తి శ్రీరాముడనగ
సత్యంబువీడని సద్వ్రతంబు వహించి
సకలావనికి హరిశ్చంద్రుడనగ
పరదారలను మాతృభావంబునంజూచి
లాలితగుణుడు ప్రహ్లాదుడనగ

గీ. పుడమి విలసిల్లు నాపుణ్య పూరుషుండె
నృపతియన నొప్పునుగాని నీచవృత్తి
దిరిగి ప్రజలనుబాధించు దేవఘాతి
పతియె ప్రజలకు మహి నరపశువుగాని. 150

మ. అని యీరీతిని పెక్కునీతులను నాయంభోజపత్రాక్షి తా
ననినన్ రాజవి లెక్కసేయకయె కుప్యన్మానసోపేతుడై
వనితా నీతులు చాలుజాలునిక నీవాదంబులన్ మానుమీ
చనుమీ ద్వారముదీయనింక నిటకుం జాలంబు చేటౌజుమీ. 151

తే॥ గీ॥ వాకిలిందీయకుండిన వనితనేను
బలిమినైనను లోనికివచ్చువాడ
నంతియేగాని నినువీడ నద్దినిజము
యనుచుబల్కంగ వినియప్పుడబ్జవదన. 152

క. ఒడలెల్ల జమటగ్రమ్మగ
గడగడ దేహంబుమిగుల గంపమునొందన్
తడబడెను వాక్కులమరగ
దడయకనుడువంగ దొడగె దగనీరీతిన్. 153

ఉ. నేనిల భక్తిమై పతిని నిచ్చలుగొల్చి జంతునేని నే
మానధనాఢ్యనేని పతిమాన్యతపోధను డయ్యెనేని యా
జానకిగోరి రావణుడు సచ్చినభంగిని నాదుప్రాణమా
మానము చూరగాగొనెడు మానవుడిమ్మహి జావకుండునే. 154

తే. గీ. విపినములలోనగంటకావృతములైన
ఘనమునా జెట్ల గార్చిచ్చు గాల్చుభంగి
నాదు శోకాగ్ని ప్రజలకు బాధలడప
గాల్చకుండునె యీక్రూర కఠినచిత్తు. 155

క. హా! దైవమ నన్నిగతి
బాధల్ బెట్టంగనీకు బాడియెదలపన్
సాధుజన రక్షకుండవు
గాదే ననుబ్రోవ చేతగాదే నీకున్. 156

తే. గీ. నాధ నిన్నెడబాసిన నాటగోలె
పెక్కుబాధల నృపుడు నన్ బెట్టుచుండె
నిన్ను కడసారి మదిలోన నిలిపియిపుడు
మానరక్షణ మొనరింతు మహినిబాసి. 157

క. ఈవిధి బెగడొందుచుదన
భావంబున గాంతుదలచి భామయమలవడగా

నావనిత దివిసిజూడఁగ
బోవంగా నేగెననఁగ మూర్ఛనుబొందెన్. 158

గద్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధికజని తాంధ్ర కవిత్వ ధారా కౌశలుండును, పరమభాగవత శ్రేష్ఠుండును, చిత్రలేఖ కళానిపుణుండును, గాన విద్యాభి లాషుండును, నగు పెదపాటి వేంకట చలపతి జ్యేష్ఠపుత్ర వెంకటరమణ ప్రణీతంబైన సువ్రత యందు ద్వితీయాశ్వాసము సమాప్తము.

శుభమస్తు అవిఘ్నమస్తు.

సువ్రత.

తృతీయాశ్వాసము.

ఆ. అట్టులుండ నెచట నలుకుమగనరాక
నృపుఁడు లోనికేఁగ నెంచి తలుపు
బలిమిదెరచిమూర్ఛ బడిన భూసురరాణి
గాంచి సంభ్రమంబు గదురనపుడు. 159

ఉ. తానొకటెంచ దైవమిల దానొకటెంచెను నన్నవాక్యముల్
యీనడిరేయి నీమొకడ నెల్లరకుం దృశమయ్యెనక్కటా
మానధనంబు గాచికొన మానిని ప్రాణము వీడెనయ్యయో
బూనుటదెట్లు యంధుడెల పూజ్యుసుగ్రంధ విమర్శనంబిలన్. 160

ఉ. ఏటికినీమొగోటితిని నేటికి భూసురు గాశి కంపితిన్
యేటికినిందువచ్చితిని నేటికి వీరల మాటవింటినే

డేటికిజంపితీదరుణి నేటికి ద్రోసితి నీమొమాటలన్
యేట కిరాతకుండ యికనేటివిపత్తుల గంటిదైవమా. 161

ఉ. ఈవిధిబెక్కురీతుల నహీన విషాదము నొందుచుండగా
భూవిభుజూచి రోషమున భూసురుడొక్కరు డిట్లుబల్కెనా
భావజుకీవుదాసుడవు బ్రాహ్మణులన్ మముదూరనేటికిన్
నీవవివేకివై తిరుగ నేర్తుమె నిన్ జెరుపంగమిత్రమా. 162

తే॥ గీ. అనుచుబల్కంగ రాజుతా నతనిజూచి
యిచ్చకములను బల్కుచు నెగ్గుసేయ
నీకుజాలిన దుర్మతి నెందుగనము
మాయుమిక నోరు ప్రేలకు మూర్ఖచిత్త. 163

మ. నరనాథుండిట బల్కబ్రాహ్మణుడు దానత్యుగ్రుడై యిట్లనెన్
ధరణీనాయకునంచు నీవిటు మదిన్ ధైర్యంబుగాబల్కెదా
ధరణింగల్పెద నాదుపాదమున నిన్ తద్ధ్యంబునం జూడరా
శిరముంజెక్కలుజేతురా పిడికిలిం సిగ్గొనురా దుర్మతీ. 164

ఉ. బీరముతీగతెంబలుకు విప్రగనుంగొని రాజుబల్కె నో
రోరి వెడంగుబ్రాహ్మణుడ యుక్తమయుక్త మటంచునెంచకన్
కారుల నెన్నొ ప్రేలితివి కాలునిచెంతకు బంపుచుంటినిన్
శూరుడవై ననాయెదుట నూటిగనిల్వు ధరామరాధమా. 165

తే॥ గీ. అనుచు బల్కుచు రాజుతా నపుడువిప్రు
ముష్టిఘాతము బ్రాజేయ బూన్కనతడు
కనలిపై బడి రాజును గాసికొమ్మ
టంచు నేయంగ మూర్ఛిల్లె నవనివిభుడు. 166

తే॥ గీ. రాజువడ బ్రాహ్మణుం డతిరయముమీర
బాసెనచ్చోటి తనపిక్క బలముసూపి

కొంతదడవుకు సువ్రత సుంత సేద
దేరి కను విచ్చి జూడ నల్ దిక్కులందు. 167

క. జనసూన్య మయ్యెగేహము
జనపతి యొక్కరుడె యచట జచ్చినమాడ్కిన్
గనుపట్ట నామెకుందగ
మనమున హర్షంబు సంభ్రమంబుం గదురన్. 168

తే॥గీ. ఇట్టిసమయము జేకూర్చి నట్టిదేవు
డెట్టికరుణకు దానిల బుట్టినిల్లొ
దిట్టతనమును మదినెంతొ మట్టుపరచి
పట్టణము పీడి యొకత్రోవ బట్టిపోదు. 169

చ. అనివడిలేచి సువ్రతయు నల్కుడు జేయక నిల్లువీడదా
మనమున నెంచి దైవమిటు మానముగాచుట కెంతొ సంబరం
బును సదనంబు వీడగను పుట్టువిషాదము సందడింపగా
వనితగృహంబు వీడుటయె బాగనియెంచెను నత్తరిందగన్. 170

ఉ. ఈవిధి నిల్లువీడగను నెంచి మహేశుని నిల్లువేడె నో
దేవ మదీయ మానమును దీనతవేడగ గాచినాడవో
భావజదర్ప సంహరణ పన్నగభూషణ పాపహారణా
బోవుచునుంటి గాశిగన బ్రోవుము బాలశశాంకధారణా. 171

చ. నిలయము నిన్ను పిడుటకు నెంతొవిషాదమునొందుచుంటినీ
వలుగకుసుమ్ము నేనచట నాగకవత్తునునిన్ను గాంచనా
చెలువునిగూడి సత్వరమ చిన్నదనంబును బొందకుండుమీ
సలలితవృత్తి దీవనల సాగగనంపుమి బోయివచ్చెదన్. 172

తే॥గీ॥ ఇట్లుజింతించి యొకలేఖ నిరవుగాను
వ్రాసిగోడకు నమరించె వనరుహాక్షి

తనదుపతివచ్చినం దనదశయునతని
కెరుకజేయగ మదిలోన నెంచియపుడు. 173

సీ. ప్రాణేశ వినునీవు వారణాశికిజను
నాటగోలెనునరనాధుడిచట
ననుభంగపరుపంగ మనముననూహించి
చెప్పశక్యముగానిచిక్కులెన్నొ
కల్పనజేయుచు కానిచేతలనెన్నొ
జేసెనుగాని దిగ్వాసుకరుణ
వడసిననిజమైన భక్తురాలనుగాన
దప్పించుకొనియిట దాటివచ్చి.

గీ. యుండగారాదు దుర్జనుడున్న చోట
నట్లగాకయుగాశికి నరుగుగోర్కె
బుట్ట మనమున ధృతినెంతొ మట్టుబరచి
వారణాశికి నినుజూడ వచ్చుచుంటి. 174

క. ఆనివ్రాసిసువ్రతాఖ్యయు
మనమునవిశ్వేశు బెక్కు మార్గములదగన్
వినుతించి గాశికప్పుడు
జనియెను దన కాంతుజూడ సంతస మెసగన్ 175

చ. ధనమునొసంగుగాక పటుదార్ఢ్యము దేజము జూపుగాకనే
పనియొనరించుగాక బహుభంగుల దియ్యగ బల్కుగాకతా
గనలునుగాక దుష్టుడతి కష్టములెన్నియొ బెట్టుగాకిలన్
మనమున నెంచగా సుజన మానసమించుక యుం జలించునే. 176

ఉ. కాశికిబోయి బ్రాహ్మణుడు గాంచగనేరక రాజశేఖరున్
మోసముజేసె భూవిభుడు ముద్దియనేమియొనర్చెనోకదా

యీశ! పరాత్పరా! వరద యింతటికష్టముగల్గజేయనే
దాసుడగానెనీయెడల దప్పులజేసితినే కృపానిధీ- 177

తే॥గీ॥ ఇట్లుజింతించి దనయూరికేగనెంచి
బ్రాహ్మణోత్తముడతివేగ బయలుదేఱి
ద్రోవనవశకునములెన్నొ దోచుచుండె
దుఃఖమింతయు మదినుండి తొలగనీక. 178

ఉ. వచ్చిగృహంబుజేరి తన భార్యగనుంగొన లేక భూసురుం
డచ్చెరువంది భూవిభుని నాత్మగతంబున నెంతొదూఱుచున్
హెచ్చగుదుఃఖమంది తనహీనదశందలపోయుచుండి తా
జచ్చుటమేలుగాదలచె సాధ్విగనుంగొనలేకయుండినన్. 179

క. బహుభంగులనీరీతిని
తహతహపడిభూసురుండు దద్దయుమదిలో
సహజమగుధైర్యమూనియు
సహహో యనియుత్తరంబు నలరుచుగనియెన్. 180

క. కనిదాని జదువగా దన
మనమున దుఃఖంబు మిగుల మ్రాన్పడంగా
ఘనచరితు డాతడీగతి
జనియెను విలపింప భార్య సాధ్వి దలచుచున్.

ఉ. నిన్నెడబాసి యొంటిమెయి నేనెటు నిందు మనంగ నేర్తునే
పున్నమచంద్రుబోలు ముఖముం దగ జూడకనెట్టులుందునే
నెన్నడు విందునీపలుకు లెన్నడువాఱ్పథ గ్రోలుదుందగన్
చిన్నదనంబు నొందు నిలుచేడియనెల్లడబాసి బోయితే. 182

ఉ. ప్రీతిమెయిం దయారసము పెంపుదలిర్పగనీవు నాదెసన్
నీతులనెన్నొ జెప్పనవి నీతుడనై సరకింత జేయకన్

ఘాతుకుడౌ నరాధముని కల్మష బుద్ధినెఱుంగలేనియా
పాతకమంది యీగతిని బాధలనొందితి ప్రాణనాయకా. 183

చ. వినునవివేకియౌఖలుడు నీచపు వృత్తి బలాత్కరించగా
మనమున నెంత గుందితివొ మానమునెట్టులగాచికొంటివో
ఘనమగు శోకవహ్నిబడి గ్రాగుచు నేమియొనర్చితో ననున్
అనుదినమున్ మదిందలచి యార్తిని నెట్లుమెలంగితో సతీ. 184

సీ. వేదార్థముం జెప్పవే యంచునన్ జేరి
ప్రేమచేననుగు నావెలది యెవరు
శిష్యవర్గమునన్ను జేరబాదంబుల
ననుగజూచి ముదంబు నందునెవరు
వీణవాయింతునా గానంబు వినుమంచు
ముదిత చిత్తునిజేయ ముదితయెవరు
ఎప్పుడెద్దిహితంబొ జెప్పకయే జేసి
మెప్పొందు నొప్పుల కుప్ప యెవరు

గీ. అయ్యయో యెట్టినాసతి యరసిజూడ
నెంతగుందును నినుగూర్చి యేమిదలతు
విధికృతంబిట్టులుండంగ వివేకమెట్లు
గలుగునాకిల సుఖములు గలుగుటెట్లు. 185

ఆ.వె. ఇట్లుజింతనొంది యేర్పడ నృపునెంచి
బ్రతినలెన్నొ బల్కి బ్రాహ్మణుండు
మోముజేవురింప ముడివడకనుబొమల్
రాద్రిమతిశయిల్ల రభసమునను. 185

తే.గీ. తులువప్రేలరి కౌగులు బలికితివట
తెలసెనీదగుకౌత్రము దిక్కులేని

మగువలను బట్టి బాధింపఁ గుదు గాని
ప్రజల నేలంగ జాలుదే పలువ నీవు. 187

ఉ. నోరెటులాడెరా తులువ న్యూనత జెందగ జేయ నా సతిన్
గారుల వెన్నొ ప్రేలితలు కాలుని చెంతకు బోయి చేరగా
నోరి దురాత్మ కాతరుణ మొప్పుగ డగ్గరియుండ నీవిలన్
నేరతు వేసు బుద్ధులను నెవ్వరు చెప్పిన యేని దుర్మతీ. 188

ఉ. భూసురునాము నేని మహీ భూరితపోనిధి నైతి నేనియున్
నాసతి దాఁ బతివ్రత య నన్యగుణాన్వితయయ్యె నేనినన్
మోసము జేసినట్టి ఖలు మూర్ఖదురాత్ము శిరంబు వ్రక్కలన్
జేసియుగాని యీపురము జేరను దైవము సాక్షి దీనికిన్. 189

క. పలువిధముల నీగతిన్నృపు
దలపోయుచు బ్రాహ్మణుండు తరగని క్రౌర్యం
బలవడ శాపంబిచ్చుచు
తొలగెను పట్టణము వీడి తొయ్యలి జూడన్. 190

తే.గీ. వారణాశికి బోయిన వనరుహాక్షి
నాథుకొరకట పట్టంపు వీథులందు
సాధుజనులను మరిగల్గు సర్వజనుల
నరయుచుండెను నీగతి కోరత లేక. 191

సీ. చూచితిరే నాథు సుజన బాంధవులార
మధురవాసియు లసన్ మధురభాషి.
కాంచితిరే నాథు ఘనతపోధనులార
భూసురుండును కళాభాసురుండు
కంటిరే మన్నాథు ఘన వేదవిదులార
రక్షితుండును దీనరక్షణుండు

కన్గొంటిరే నాథు గమలాక్షులార నా
సుందరుండును లోకసుందరుండు.

గీ. చెప్పగదరయ్య పుణ్యము జెందరయ్య
కావగదరయ్య నాగతి గాంచరయ్య
అబల బతి నెడబాసితినయ్య నాకు
జూపగదరయ్య నాప్రియు సుకృతమతిని. 192

శా. ఓకాశీపురనాథ భక్తవరదా యో సాంబవిశ్వేశ్వరా
యోకల్యాణి కృపానిధీ వరమతీ యోయన్నపూర్ణేశ్వరీ
యోకారుణ్యగసాల వాల వరదా యోవిఘ్నరాజా యికన్
నాకుంజూపరదేమొకో ప్రియసఖున్ న్యాయంబొ మీకుందగన్. 193

తే.గీ. అనుచు గంగను డాయంగ నరుగుదెంచి
యచటి విప్రుల వేర్వేర నరసియరసి
గాంచనేరక దనప్రియు గాసినొంది
కాంత సువ్రత వేడె నాకాశనదిని. 194

క. సుజ్ఞానతరంగ మంగళ
విజయశ్రీజనిత సలిలవిమలతరంగా
నిజభక్త హృత్సుసంగా
భజియింతును నిన్ను గంగ భక్తిచెలంగా. 195

ఉ. నిన్ను స్మరించి యెల్లరును నిత్యము సద్గతి జెందుచుండుటల్
నిన్ను స్పృశించి యెల్లరును నిర్మలులై దనరారుచుండుటల్
నిన్ను గనుంగొనం జనులు నేత్రములందరి యింపజేయుటల్
సన్నుతకీర్తి నేవినియు జాలగ జూచియు జేరవచ్చితిన్. 196

క. అమ్మ నిన్ను జేరవచ్చితి
నమ్మా యేకపట మెరుగ నమ్మా వినుమీ

హేమ్మనక జేకొనందగు
సమ్మాత్ర ప్రియమొసగ నన్ను హరుప్రియగోమాత్ర. 197

సీ. ధారాధరోపమదంతి వర్గంబుల
మడియింప జాలెదుమకరములను
అవనీధరానళినైన నొక్కటబట్టి
మ్రింగజాలెదు ఘోరమీనములను
గండభేరుండంబు గబళించగాజాలు
భయజనకంబులౌ పక్షితతుల
భూమినిర్భణముగా మోయజాలిన పెద్ద
ఘోరాకృతులు గల్గుకూర్మములను.

గీ. నీదుకుక్షిని నిడుకొని నేర్పుగదుర
బ్రోచుచుంటివి యనుపమ భూతదయను
స్త్రీని యబల నదృష్టవిహీనురాల
సమరవాహిని నన్ బ్రోవసరు దెనీకు. 198

చ. మరియునువిన్నపంబొకటి మంగళవాహిని యాలకించిన
న్నిరవుగనీదు కుక్షినిడి యెన్నిభవనంబులకేని మత్ప్రియున్
చిరతరపుణ్యు నాపురుషసింహుని వేదపరాయణుండగన్
సరగునగూర్చ గానివియొసల్పుచునుంటిని మత్ప్రణాముల్. 199

సీ. పడరానికష్టల్ బడియొట్టకేలకు
బతిగూడజే చంద్రమతిబుడమిని
బలురక్కసుల పాలబడియు సన్మహిమచే
గూడలేదే సీతకూర్మిపతిని
వనవాస మజ్ఞాతవాసముల్ దాజేసి
పతులగూడదె ద్రౌపదీ తరుణియు

చండశాసనుడైన జమునితావెరపించి
విభుబ్రతికించె సావిత్రిబుడమి.

గీ. సర్వభూతాత్మకుండగు సామినన్ను
మరచునే భక్తురాలను మహినిగానొ
వడయకుందునె నాపతిబరగనేను
గంగనీకృపనైననుమంగళాంగి. 200

ఉ. అంగజదర్ప సంహరణుడా నతినిచ్చనొబోకుమంచునా
మంగళగాత్రి పార్వతిసుమంగళితోడుత నాడుచుంటివో
వెంగలినైన ననుంగవయు వెక్కసుదీయుమనంచు నెంచితో
గంగశుభాంగినన్ననవు గాంచితొనాదెస దోషముండగన్ 201

చ. అనుటయుగంగ మంగళతరాంగతరంగ సుసంగసత్కృపా
జనకమహాంతరంగ నిజసజ్జనహృద్ సరసీజభృంగ తా
మనమది పొంగ సుచరితను మంగలతూర్యములుంజెలంగహా
యనుచు జనుల్గనంగ నుదినబ్బురపాటొదవంగజేకొనెన్ 202

గద్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధికజని తాంధ్ర కవిత్వ ధారా కౌశ
లుండును, పరమభాగవత శ్రేష్టుండును, చిత్రలేఖ కళానిపుణుం
డును, గాన విద్యాభి లాషుండును, నగు పెదపాటి
వేంకట చలపతి జ్యేష్ఠపుత్రి వెంకటరమణ ప్రణీ
తంబైన సుచరిత యందు తృతీయా
శ్వాసము సమాప్తము.

సువ్రత.

చతుర్థాశ్వాసము.

క. అక్కడి వారదిగన్గొని
మిక్కుటమగు నబ్బురంబు మీరినదుఃఖం
బెక్కుడగు భక్తితోఁ బతి
మ్రొక్కంగా సాగిరిట్లు ముద్దియ కెలమిన్. 203

తే.గీ. అమ్మ మానిసివనుకొంటి మంతెగాని
ధర్మదేవత వివని తలఁపులేక
పాదముల కేము మ్రొక్కని పాతకంబు
సైచి గొంపోమ్ము మముగూడ స్వర్గమునకు. 204

ఉ. ఏమితపంబు జేసితివొ యెంతటి నోములు నోచియుంటివో
ల్బామున తల్లి నిన్నమర వాహినితాఁ గొని పోయెఁ బ్రీతిమై
నీమహిమ దెంతయున్న మహినిష్టమెయిన్ దపమెంత జేసినన్
నీమహిమం గనుంగొనగ నెవ్వరి కేనియు శక్యమే ధరన్. 205

క. ఎంతటిసుదినము మనలకు
నెంతటి భాగ్యంబొ దలప నెంతసుగతియో
చింతలవియన్ని దీరెను
స్వాంతములుం జల్లనయ్యె సాధ్విం జూడన్. 206

ఉ. ఈగతి సంస్తుతుల్ సలిపి యేగిరి వారు గృహంబు జేరియున్
భోగములుం భుజించుటలు భూరితపంబుల నోసిసాధ్వితో
నేగగ లేని జన్మమది యేలనటంచు మదిం దపింపగా
సాగిరి యామె దాసుకృత జాలమ దెంతటి దోదలంపగన్. 207

క. భూసురుఁడు రయము మీరంగ
గాశిం జేరంగ జనియె గంగ తనసతిన్
భాసిలుచు దనదు గర్భుని
వాసినిగా జేసి కొన్న పర్వదినంబే. 208

మ. జనివిప్రుండతి సంభ్రమం బొదవగా సౌధాంత భాగంబులన్
జనపూరంబులు భక్తఘోష యుతముల్ సత్రింబులన్ వీధులన్
ఘనమౌ పూనికతోడ దా వెదకియున్ గాంచంగ లేకన్ సతిన్
జనియెన్ గంగయె బ్రోవటంచు దనకున్ సాధ్విం దగం జూపగన్.

ఉ. ఆసమయంబునన్ మరకలచ్చట గొందరుగూడి యద్భుతా
వేశులునై యొడల్ మరచి వెంగలులోయన మధ్యనున్న యా
భూసురుభార్య సువ్రతను పుణ్యచరిత్రను జూచి వేడ్కతో
భాసురలీల నీగతిని బల్కగసాగిరి వారలెల్లరున్. 210

సీ. భళిర యీమగువకు బ్రాణంబులుండిన
విఘుతునే యనిబల్కు వేడ్కనొకఁడు
తలక్రిందుగా నెంత తపముజేసిన యేని
బడయజాలమటంచు బల్కునొకఁడు
యెట్టిగుణాఢ్యయో యెంచనీసుందరీ
కారు లేలనటంచు కసరునొకఁడు
యిల్లాలు దానైన నింతికినీగతి
బట్టనేలయటంచు బల్కునొకఁడు

గీ. బల్కుచుండగనీగతి బలువురచట
దానిగనుగొన విప్రుడాదరికి జేరి
యేమిటిదియన వారలాయింతిజూపి
జెప్పెయాతనికాకథ శీఘ్రమునను. 211

చ. కనుగొనిబ్రాహ్మణుండు జనకాంతయవస్థను నాత్మలోపలన్
ఘనమగుదుఃఖముంగదుర గాళ్ళదడంబడ నామెజేరగా
జనిచని యీశ్వరాయనుచు సాధ్వియటంచును మూర్ఛవోయెనా
జనులది జూచి విస్మయము సంభ్రమముంగని జూచుచుండగన్.

క. అచ్చటివారాబ్రాహ్మణు
నచ్చెరువొందుచును జూచి యయ్యా రేయీ
జచ్చిన యువతింగనుగొని
హెచ్చుగ వీడడలనెద్ది హేతువొ తెలపన్. 213

తే.గీ. అనుచువారలుగారణ మరయుచుండ
కొంతతడవుకు విప్రుండు సుంతసేద
తేరివారల గన్గొని ధీరులార
ఆలకింతురె నామనవన్నలార. 214

క. ఓపుణ్యులారవినుడీ
యీపుణ్యాంగనయునాదు యిల్లాలుజుడీ
ఆపదల జెందిగంగయె
ప్రాపని యీగతిని జెంద వచ్చెం జుండీ. 215

చ. అనితన వృత్తియున్ నృపతి యాగడముందను గాసికంపురన్
ఘనమగు చిక్కులందనదు కాంతనుబెట్టుటనాదిగాగనా
జనపతిచేష్టలందెలిపిసాధ్విగనుంగొనుదుఃఖమందగా
మనమున సంశయంబుగనిమారిటువల్కిరివారలప్పుడున్. 216

తే.గీ. అయ్యనీదగు కథనెల్లనాలకించి
జాలిపుట్టెనుగాని యీసాధ్వినీదు
భార్యయంటివి నీబల్కు బరిగమేము
సమ్మనొక్కటిదృష్టాంతరమ్ముగలదె. 21'

తే.గీ. వారలీగతి ననుచుండ వనరుహాక్షి
కనుల విచ్చియు దననిజకాంతుజూచి
లేవనుంకించియును దనులేవలేక
బల్కెనీగతి సువ్రత భవ్యచరిత. 218

చ. కలగనుచుంటినో నిజమొ కాంతునిజూచెను భాగ్యమబ్బెనే
నిలనదిగల్గనేరదని యీశ్వరుబత్ని సుగర్భవాసినై
మెలగెదనంచు నేమె గనమేలిటు జేకురజేసెనాకుహా
కలుషములేనిపత్నులకు గల్గునె భర్తృవియోగ దుఃఖముల్. 219

తే.గీ. అనుచుబల్కగ పల్లెలునామెజూచి
తల్లియీతనిమాటలు గల్లలనుచు
దలచితిమిగాని నిన్నిది దెలసెనిజము
సుఖము గనుమమ్మ నీప్రియసఖునిగూడి. 220

క. ఈరీతివారుబల్కగ
నారీమణియన్నలార ననుబతి గూర్పన్
గోరి మిమ్ము గంగ పంపెను
యేరీమీసాటి బంధు లిమ్మహినాకున్. 221

తే.గీ. అనుచు వారలగొనియాడి యబ్జవదన
గంగకెదురయి తనహస్తకమలములను
మోడ్చితనమదిలో నెంతొమోదమలర
ప్రార్థనలుజేసె నీగతిబతిసిగూడి . 222

ఉ. అంబరొ నీదయార్ద్రహృదయమ్మది గన్గొనినిన్ను జేరగా
నంబరమొందజేసితివి స్వాంతముజల్లనజేసె తమ్మరో
సాంబుడు నిన్నునూరకయె సాధ్వియటంచును దావరించెనే
యంబరవాహినీ జనని యద్భుతమయ్యెడు నీచరిత్రముల్. 22

క. తల్లీనేనీ గుణయుతు
నిల్లాలై జన్మమొంద నెన్నిభవములన్
గొల్లలుగ వరము లిమ్మిక
జల్లసినీచూపులలర జననీగంగా. 224

క. అమ్మ నినువీడుటకునా
నెమ్మనమున దుఃఖమొదవు నిజమదినుమ్మీ
సమ్మవలెనాడుమాటల
జువిస్మాయేటేటనిన్న జూతుంజుమ్మీ. 225

క. అమితమగుభక్తి నీగతి
నమరనదింబోగడి వారలరిగిరిపురికిన్
అమరనుతు విశ్వనాథుని
కమలేక్షణ యన్నపూర్ణ గాంచెదువేడ్కన్. 226

తే.గీ. అరిగివారలు విశ్వేశ్వరాలయంబు
గానకేగియునచట నాగరశికంతు
నమితమాభక్తి మదిలోన నమరనపుడు
బ్రార్థనలుజేసిరీగతి బ్రమదమునను. 227

సీ. సుజనహృద్ధరణాయవిజితేంద్రియపరాయ
దివిజకోటి నుతాయ తేనమోస్తు
గిరిరాజజాపాయగిరిరాజ చాపాయ
త్రిభువనవినుతాయ తేనమోస్తు
పన్నగభూషాయ భవ్యచరిత్రాయ
త్రిపురసంహారాయ తేనమోస్తు
పావకనయనాయ బాల చంద్రధరాయ
త్రిశిఖభృద్ధస్తాయ తేనమోస్తు.

గీ. దీనరక్షణ బిరుదాయ తే నమోస్తు
జ్ఞానదీపికదాతాయ తే నమోస్తు

జానకీపతి సేవ్యాయ తేనమోస్తు
మానినీమానరక్షాయ తే నమోస్తు. 228

మ. అనియీరీతిని బెక్కులైన గతులన్నాదంపతుల్ యిర్వురున్
ఘనువిశ్వేశ్వరు గాలకంఠునిదగన్ గాశీపురాధీశ్వరున్
వినుతింజేసియు వారలప్పుడు లసద్విఖ్యాతభక్త్యుద్ధతిన్
జనిరుర్వీశుని జూతమంచు మదిలో సంతోషముంజెందుచున్. 229

క. చనివారురాజుజూచియు
మనుజేశ్వర నీకు మామమనవి దెలుపగా
జనుదెంచినారమిప్పుడు
వినవలెమముసాంతముగను విసుగక వేడ్కన్. 230

ఉ. దుష్టులశిక్షజేయుటయు ధూర్తుల సుక్కడగించి వేయుటల్
శిష్టులగాచి యెల్లపుడు శ్రీయుతులందగ వారిజేయుటల్
కష్టపుగాలమందు బ్రజకాంక్షల దీర్చి తరింపజేయుటల్
యిష్టముతోడ భూరమణు లెప్పుడు జేయుటకృత్యముర్వరన్. 231

తే.గీ. ఎల్లశ్రీలకు మహిబుట్టినిల్లనంగ
జెల్లుమధురనునివసంబు జేతునేను
భూసురుండను తపసిని పూజ్యరాలు
యైనయీసతి నాభార్య యగునుజుమ్ము. 232

ఉ. ఆపురినేలు భూరమణు డాత్మయొకింతయు భీతిజెందకన్
బాపములే యొసర్చుదగ బాధలబెట్టెడు నెల్లవారలన్
గాపురమింకనాపురిని గష్టమటంచును నెంచినేనునీ
ప్రాపునగోరివచ్చితిని బాధల మాన్పెదవంచు భూవరా. 233

తే.గీ. అనుచు దనగాశికంపుట యాదిగాగ
నృపునకానర్చినచేతల నేర్పుగదుర
నెత్తిజెప్పగనాన్నృపసత్తముండు
బల్కెనీగతి భూసురు భామనుడప. 234

ఉ. భూసురవర్య నిన్నిసగ బుట్టెను దుఃఖము నామనంబునన్
గాసిని జెందకుండుమిక గాంతయు నీవు సుఖంబు నొందగా
జేసెదనాదురాత్ము యముచెంతకుబంపి పురంబు వారికిన్
జేసెద మేలునామధుర జేకొనియుంచెద నాదుపాలనన్. 235

చ. సమరముజేయ నేదినము సర్వశుభప్రద మంచు నెంచుదో
యమరసమాన నీవిపుడ నానతి నీయుము యప్పడే వెసన్
గ్రమమునవచ్చి యాఖలుని కాలునిచెంతకు బంపిమీదియా
శ్రమలను దీర్చిమీవు దగసంతసమిచ్చెద భూసురాగ్రణీ. 236

క. అనిరాజు వల్క విప్రుడు
ఘనమగుసంతసము జెంది కాశుదలిర్పన్
అనిజేయ దగిన నొకశుభ
దినమదినియమించె నపుడె ధీరత మెరయన్. 237

తే.గీ. అప్పడే మంత్రిబిలువంగ నంపిరాజు
వానిగన్గొని భూసురవాంఛ దెలుప
వల్లెయనిజెప్పి యామంత్రివరుడు వేగ
దగినయత్నంబు జేయించె దాడివోవ. 238

చ. తరుణమువచ్చుదాక నటధాత్రినురుండు సతీసమేతుడై
పరమదయాళుడున్నిగుల పౌరుషశాలియునైన భూవిభున్
నిరతముబాయకుండి తగనేర్చుకొలంది హితోపదేశముల్
జరుపుచునుండె సంగరము సల్పగబోయెడునంతదన్కయున్. 239

తే॥గీ. తరుణమదివచ్చె ముదమున ధాత్రివిభుడు
కరిబలంబును తురగముల్ కాల్బలంబు
బలసి తనుగొల్వ మంగళ వాద్యములతో
జెలగుచును నేగె యుద్ధము జేయువేడ్క. 240

ఉ. భూవిభు డేగుచుండెగని భూరిబలంబుతోడ నాజకన్
భావమునందు గాతుకము బట్టగ జాలక పౌరులెల్లరున్

జేవతో మంగళధ్వనులు జేయుచునుండగ మోదమందుచున్
రావణుజంపగా జనెడు రాఘవుడో యన నొప్పుచుండగన్. 241

తే॥గీ. పోయి మధురను జేరి యాపుడమితేని
కెరుకజేసెను దనరాక నిరవుగాను
వాడునుంధగు సన్నాహ మాచరింప
గడువొసంగెను యారోజు గడుచుదనుక. 242

మ. ఇరుపక్షంబులవారు యుద్ధవనిలో నేర్పాటుగానిల్చియున్
కరిపత్రావళితో పదాతుల లసద్గాంభీర్యనాదంబుతో
గరిమంజూపుచు బోరుచుండి రెలమిన్ గ్రౌర్యాతిరేకంబునన్
దురమొప్పెన్ రఘువీర రావణులతో తుల్యంబు నానుర్వరన్. 243

క. ఈరీతి మూడుదినములు
బోరాటము సల్పనపుడు బూజ్యుడు కాశీ
వీరుడు జయమునుబొందెను
ధీరత మధురేశుజంపి తేజమెలర్పన్. 244

తే॥గీ. చంపిజయలక్ష్మిగొన్నయా జనవిభుండు
భూసురుంజూచి ముదమున బుణ్యచరిత
సంతసించితె మదిలోన జింతమాని
యనుచు నోదార్చె భూసురు నధిక కరుణ. 245

చ. అనుటయు బ్రాహ్మణుండపుడు నాత్మగతంబున మోదమందుచున్
జనపతిజూచి భూరమున సంతసమందితి గానియీపయిన్
జనములుమెచ్చ నీమధుర సర్వశుభప్రద మాటనిప్పడే
ఘనముగ గొంచునేలుమిక కాంక్షది యొక్కటియే మనంబునన్.

ఆ॥గి. అనుచు భూసురు డీగతి నాడుచుండ
పౌరులెల్లరు జనుదెంచి బహువిధముల
గాశిపురనాథు బొగడిరి కాంక్షమీర
జయజయ ధ్వనులెసగంగ సంతసమున. 247

శా. దేవా కాశిపురీశ్వరాయిటుపయిఁ దేజంబు సౌఖ్యోన్నతుఁ
ఏ వేళఁ నినుఁగాయుచుండగమదిఁ యింపొందునట్లుఁ దగఁ
నీవెల్లప్పుడు సర్వసౌఖ్యములతో నేలంగనుర్విస్థలిఁ
దేవుండిచ్చుడు గాత నీకువరముఁ ధీరత్వమేపారగఁ. 248

ఉ. పాపితివయ్య మా వెతల భవ్యగుణాకర పార్థివోత్తమా
పాపితివయ్య యీఖలుని బాపితివీపురి దైన్యమంతయు
న్నీపురినెల్లకాలమును నేలుము భూసురు నాజ్ఞమీరకఁ
శ్రీపతినిన్ను నెల్లపుడు శ్రీయుతుజేయుత భూధవోత్తమా. 249

క. అని బొగడి సువ్రితామణి
గని వచ్చిన వారలెల్ల గారవమొప్పఁ
వినుతింప జొచ్చిరామెయు
దనయను రాగంబు జూపె దద్దయువేడ్కన్ 250

సీ. మహిమచే సావిత్రి మగనితా బ్రతికించు
కొని సుఖమొందెను కోర్కెలలర
పడరాని కష్టముల్ బడియు ద్రౌపదితన
పతులకు గూర్చెదా బరమసుఖము
తననిష్టచేతనె దమయంతి దనపతి
గూడిసుఖంబుల గుడిచెనెలమి
పతిదాన బద్ధంబు బల్కనీయకనుండి
మహిమచే దాచంద్ర మతియునిలను

తే॥గీ. అట్టివారలు నినుబోల రనగవచ్చు
నీదుమహిమచే నీపతి నీవెగాక
ఎల్లప్రజలును సంపన ముల్లములను
బొందిసుఖముల దేలుచు నుందురింక. 251

తే॥గీ. అనుచు బల్కెడువారల నపుడు రాజు
గాంచి జనులార మీదగు కాంక్షదీర్తు

నేలుదీపురి మీరెల్ల నెక్కుడైన
సంతసముజెంది గుడువగ సౌఖ్యములను. 252

తే॥గీ. అనుచు వారల వీడ్కొని యపుడురాజు
భూసురుంగని ముదమున పుణ్యచరిత
నీదుయాజ్ఞను మీరగరాదునాకు
జేయుమికనన్ను పట్టాభి షిక్తుగాను. 253

చ. అనుటయు భూసురుండు తగనార్యులనెల్లను బిల్వనంపి తా
జనపతిజూపి హాసదగుసచ్చరితంబును విన్నవించి వా
నిని మధురాపురంబునకు నేలిక జేయగ గాంక్షదెల్పగా
ననిరెను వారువల్లెయని యంతములేని కుతూహలంబునన్. 254

సి. భేరీమృదంగాది పెక్కువాద్యములతో
కమనీయ తరమైన గానములతో
విద్యార్థులు జేయు వేదఘోషంబుతో
మహనీయతరమైన మంత్రములతో
జనులెల్లరును జేయు జయజయధ్వనులతో
భక్తులుజదివెడు పద్యములతో
భటులెల్లరునుబల్కు భద్రవాక్యములతో
దంత్యశ్వములనినదంబుతోడ

తే॥ గీ. చెలగి యూరేగి యారాజు కొలువుజేరి
ఎల్లవారును వీడ్కొన నెంచియఖిల
దానములజేసి మంచి నిదానబుద్ధి
శీఘ్రముగ తాను పట్టాభి షిక్తుడయ్యె. 255

క. ఆశుభదివసంబుననే
భూసురవర్యుండు భార్య పొంగుచుమదిలో

భాసురలీలను గృహప్ర
వేశంబై యనుభవించె పెక్కుసుఖంబుల్. 256

ఆ.గీ నాటగోలెను యాపురనాథుడచట
జారపురుషులు మరిగల్గువారలెల్ల
భయమునొందగ జేయుచు ప్రజలకెల్ల
సౌఖ్యములనిచ్చి యేలెను సంతసముగ. 257

తే.గీ. అన్యసతులను గోరు నరాధముండు
రాజుగాని దలంప రారాజుగాని
ఇహపరంబుల రెంటను నెన్నరాని
కష్టముల నొందు నామాటస్పష్టమయ్యె. 258

చ. ధనమదిపోవు దేహమున దార్ఢ్యము పోవును నెట్టివారికిన్
మనమున ధైర్యముం జెడును మానుషముం జెడుమందబుద్ధియున్
దినదిన గండముల్ గలుగుదీనదశల్ మరణంబు గల్గెడున్
జనదటుగాన నన్యసతి సంగమ మెప్పుడు గోరనుర్వరన్. 259

క. ఈశుభ చరితము నెప్పుడు
భాసురముగ జదువునట్టి భక్తుల కెల్లన్
దోసముల నంటనీయక
నీశుడు దయనిచ్చుగాత నెక్కుడు శుభముల్. 260

గద్య:—ఇది శ్రీపరమేశ్వర కారుణ్యాధికజనితాంధ్ర కవిత్వ ధారా కౌశ
లుండును, పరమభాగవత శ్రేష్ఠుండును, చిత్రలేఖ కళానిపుణుం
డును, గాన విద్యాభిలాషుండును, నగు పెదపాటి
వేంకటచలపతి జ్యేష్ఠపుత్ర వెంకటరమణ ప్రణీతం
బైన సుచరిత యందు చతుర్థాశ్వాసము
సర్వమును సమాప్తము.

END OF TITLE